

రంజాన్ వేళలు

ఇఫ్తార్ (మంగళ) సా.6.24
సహరీ (బుధ) ఉ.4.41

ఎండా కాలమ్

	గరిష్ఠం	కనిష్ఠం
అమలాపురం	35	27

జగనన్నా... ఈ రోడ్డేంటన్నా!



ముమ్మిడివరం-కాట్రేనికోన ఆర్అండ్‌బీ రోడ్డు సోమిదేవరపాలెం సమీపంలో అధ్వానంగా మారిన దృశ్యం

> ఎమ్మెల్యే పొన్నాడ వెంకట సతీష్‌కుమార్ సొంత ఊరు రోడ్డు ఇది... ఈ రోడ్డు నిర్మాణానికి సాక్షాత్తూ ముఖ్యమంత్రి జగన్మోహన రెడ్డి శంకుస్థాపన చేసి దాదాపు 22 నెలలు పూర్తి అయ్యింది. అయినా ఇంకా పనులు ప్రారంభానికి నోచుకోలేదు. ప్రస్తుతం పూర్తిగా అధ్వానంగా మారింది. ఈ మార్గంలో ప్రయాణించేందుకు ప్రజలు హడలెత్తిపోతున్నారు. తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. అయినా కనీస మరమ్మతులు చేపట్టిన దాఖలాలు లేవు.

- అధ్వానంగా ముమ్మిడివరం-కాట్రేనికోన ఆర్అండ్‌బీ రహదారి
- ఆధునికీకరణకు రెండేళ్ల క్రితం సీఎం శంకుస్థాపన
- పత్తాలేని కాంట్రాక్టరు... మొదలుకాని పనులు
- ప్రజలు, ప్రయాణికులకు నరకయాతన

ముమ్మిడివరం, మార్చి 25: ముమ్మిడివరం-కాట్రేనికోన ఆర్అండ్‌బీ రహదారిని రూ.23.52 కోట్లతో ఆధునికీకరించేందుకు 2022 మే 13న ఐ.పోలవరం మండలం మురమళ్లలో ముఖ్యమంత్రి జగన్ శంకుస్థాపన చేశారు. 9.330 కిలోమీటర్ల నిడివి గల ఈ రోడ్డు ముమ్మిడివరం నుంచి అయినాపురం వరకు పెద్ద పెద్ద గోతులతో అధ్వానంగా దర్శనమిస్తోంది, ఒక పక్కన పంటకాల్వ, మరో పక్కన వరి పొలాలు ఉండడంతో రోడ్డు దిగబడింది. దీంతో ప్రయాణికులు తరచూ ప్రమాదాల బారిన పడుతున్నారు. రోడ్డు అధ్వాన పరిస్థితిని ముమ్మిడివరం నగర పంచాయతీ 9వ వార్డు టీడీపీ కౌన్సిలర్ అడబాల సతీష్‌కుమార్ పలుమార్లు కౌన్సిల్ సమావేశంలో చర్చకు తీసుకెళ్లారు. అయినా సమస్య పరిష్కారం కాకపోవడంతో సొంత ఖర్చులతో ఎక్స్‌కవేటరుతో ఆ గోతులను సరి చేయించారు. అయినాపురంలో గత ఏడాది జూలై నెలలో జరిగిన 'జగనన్న సురక్ష' కార్యక్రమానికి విచ్చేసిన అధికారులు, ప్రజాప్రతినిధులను రోడ్డు దుస్థితిపై గ్రామ ప్రజలు నిలదీశారు. దీంతో ఎంపీపీ కోలా గంగాభవానీ భర్త బాబ్జీ ఆ రోడ్డులో కొంత దూరం తాత్కాలిక మరమ్మతులు చేయించారు. అయితే అధిక వర్షాలు, వాహనాల రద్దీతో మళ్లీ అధ్వాన స్థితికి చేరింది. ఈ పరిస్థితిని నియోజకవర్గ సమీక్షా సమావేశంలో జిల్లా ఇన్‌చార్జి మంత్రి జోగి రమేష్ దృష్టికి ఎమ్మెల్యే పొన్నాడ సతీష్‌కుమార్ తీసుకెళ్లారు. అయినా మోక్షం కలుగలేదు. ఈ మార్గంలో కాట్రేనికోన, అయినాపురం గ్రామాల ప్రజలు, విద్యార్థులు, రైతులు తరచూ రాకపోకలు సాగిస్తుంటారు. ఆసుపత్రికి వెళ్లే వారికి కూడా ఈ మార్గమే శరణ్యం.

ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో రూ.250 కోట్లతో 11 రోడ్ల పనులను ఒక కాంట్రాక్టరు టెండర్లో దక్కించుకున్నాడు. ముమ్మిడివరం మండలంలో ముమ్మిడివరం-కాట్రేనికోన రోడ్డు, ఐ.పోలవరం మండలంలో మురమళ్ల-బాణాపురం రోడ్డు, అయినవిల్లి మండలంలో జగన్నాథపురం-ముక్తేశ్వరం రోడ్డు, రాజోలు మండలంలో రెండు రోడ్లు, తూర్పు గోదావరి, కాకినాడ జిల్లాల్లో ఆరు రోడ్లు వేయడానికి ఆ కాంట్రాక్టరుకు టెండరు దక్కింది. అయితే కోనసీమ జిల్లాలోని ఒక్క రోడ్డు పనిని కూడా సదరు కాంట్రాక్టరు మొదలుపెట్టిన దాఖలాలు లేవు. దీంతో ప్రజలు ఆయా మార్గాల్లో ప్రయాణం చేయడానికి నరకయాతన అనుభవిస్తున్నారు. ఎన్నికల సమయం దగ్గర పడడంతో పాటు ఆర్థిక సంవత్సరం కూడా ముగియడంతో ఇక ఈ ఏడాది ఆ రోడ్డు మరమ్మతులు జరిగే సూచనలు కనిపించట్లేదు.



అయినాపురం సమీపంలో గుంతలతో అధ్వానంగా ఉన్న రహదారి

ఇంతవరకు అతీగతీ లేదు



అడబాల సతీష్‌కుమార్, 9 వార్డు కౌన్సిలర్, సోమిదేవరపాలెం

ఎమ్మెల్యే సొంతూరికి వెళ్లే రోడ్డు. స్వయంగా సీఎం శంకుస్థాపన చేశారు. అయినా ఇంతవరకు అతీగతీ లేదు. ఈ రోడ్డులో ప్రయాణం చేయలేక చుట్టూ తిరిగి వస్తున్నాం. తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ప్రజల అవస్థలు చూడలేక గతంలో నేను సొంత ఖర్చులతో గోతులు సరిచేయించాను.

ఆసుపత్రికి వెళ్లే గర్భిణులు ఇబ్బందిపడుతున్నారు



సానబోయిన చంటి, రైతు, సూరాయిచెరువు

ఈ రోడ్డులో వెళ్లాలంటేనే భయమేస్తోంది. స్కూళ్లకు, కళాశాలలకు విద్యార్థులు ఆటోలు, బస్సులు, సైకిళ్లపై వెళుతుంటారు. రోడ్డు బాగోలేక ప్రమాదాలు జరుగుతున్నాయి. గర్భిణులు, బాలింతలు ఆసుపత్రికి వెళ్లడానికి భయపడు తున్నారు. రోడ్డు ఆధునికీకరణ మాట ఎలా ఉన్నా కనీసం మరమ్మతులైనా చేస్తే బాగుంటుంది.



కట్టుంగలో అరటి చెట్టుకు ముగ్గిన గెలలు

అరటి రైతు కన్నీరుమున్నీరు

- కొనేవారు లేక చెట్టుమీదే ముగ్గుతున్న గెలలు
- గిట్టుబాటు ధర లభించట్లేదని గగ్గోలు

అరటి ఈ ఏడాది రైతులకు కష్టాలు తెచ్చిపెట్టింది. పంటకు కనీస మద్దతు ధర లభించకపోవడంతో వారు కన్నీరుమున్నీరవుతున్నారు. లక్షలాది రూపాయలు పెట్టుబడి పెట్టి పండించిన వారు అప్పుల ఊబిలో కూరుకుపోయారు. దిగుబడి బాగున్నా ధర లేక దిగాలు పడ్డారు. మంచి ధర పలుకుతుందని ఆశించిన వారికి నిరాశే మిగిలింది.

ఆత్రేయపురం, మార్చి 25: కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గ పరిధిలోని సుమారు 10-12 వేల ఎకరాల్లో రైతులు అరటి సాగు చేస్తున్నారు. ఎకరాకు రూ.లక్ష నుంచి రూ.లక్షా 40వేల వరకు పెట్టుబడులు పెట్టారు. ప్రస్తుతం దిగుబడులు పుష్కలంగా ఉన్నప్పటికీ ధర లేకపోవడంతో నష్టాలు చవిచూస్తున్నారు. గణనీయమైన దిగుబడులు సాధించినా కొనుగోలు చేసేవారు కరువయ్యారు. పంటలను మార్కెట్‌కు తరలించాలంటే కూలీల ఖర్చులు కూడా రాని పరిస్థితి. కట్టుంగ, అంకంపాలెం ప్రాంతాల్లో అరటి తోటల్లో గెలలు ముగ్గిపోతున్నాయి. కర్పూర రకం అరటికి ఒడిసాలో విపరీతమైన డిమాండు ఉంటుంది. ప్రస్తుతం అక్కడ కర్పూర సాగు విస్తారంగా చేపట్టారు. గోదావరి జిల్లాల్లో కర్పూర సాగు చేతికి అందడంతో దిగుబడులు పెరిగినా కొనుగోలు చేసే నాథులు లేకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. కళ్లెదుటే పంట ముగ్గిపోతున్నా ఏమీ చేయలేని నిస్సహాయ స్థితి. గతేడాది కార్తిక మాసంలో తొమ్మిది కర్పూర గెలలకు రూ.2,500 నుంచి రూ.3వేలకు లభించేది. ప్రస్తుతం తొమ్మిది గెలలు సైకిల్‌కి కట్టి పంపిస్తే రూ.200 వస్తోంది. కూలీ రూ.300 ఇవ్వాల్సిన పరిస్థితి ఏర్పడడంతో గెలలు కోసే పరిస్థితి లేక తోటల్లోనే ఉంచేస్తున్నారు.

ప్రస్తుతం ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలోని రావులపాలెం, అంబాజీపేట, రాజమహేంద్రవరం ప్రాంతాల్లో అరటి మార్కెట్ యార్డులు ఏర్పాటు చేశారు. ఇక్కడ దళారీ వ్యవస్థ పెరిగిపోవడంతో గిట్టుబాటు ధర లభించట్లేదని రైతులు మండిపడుతున్నారు. ప్రస్తుతం కూలి ఖర్చులు కూడా రాకపోవడంతో అరటి పంటను మార్కెట్‌కు తరలించే పరిస్థితి కానరాకపోవంతో పొలాల్లోనే గెలలను వదిలేస్తున్నారు. ఈ ప్రాంతంలో ఆక్వా చెరువులు ఉండడంతో అరటి గెలలను చెరువులకు తరలిస్తున్నారు. అరటి పంటను చెరువులకు దాణాగా ఉపయోగిస్తున్నారు. దీంతో కౌలు రైతులు మరింత అప్పుల ఊబిలోకి కూరుకుపోయారు.

గిట్టుబాటు ధర కల్పించాలి

దొడ్డపనేని శ్రీధర్, కట్టుంగ, అరటి రైతు



అరటి సాగునే నమ్ముకుని జీవిస్తున్న రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి. ఎరువులు, పురుగు మందులను రాయితీపై ఇచ్చి ఆదుకోవాలి. నష్టపోయిన రైతులకు ఆర్థిక చేయూత ఇవ్వాలి. మార్కెట్ యార్డుల్లో దళారీ వ్యవస్థను నిర్మూలించాలి.

మూల్యాంకన కేంద్రం, ఎన్నికల విధుల్లో పాల్గొనే వారికి
సరైన సౌకర్యాలు కల్పించాలి

- ఎస్టీయూ జిల్లా శాఖ అధ్యక్షుడు దొరబాబు

అయినవిల్లి, మార్చి 25: పదో తరగతి మూల్యాంకనం, ఎన్నికల విధుల్లో పాల్గొనే వారికి సరైన సౌకర్యాలు కల్పించాలని ఎస్టీయూ జిల్లా శాఖ అధ్యక్షుడు పోతంశెట్టి దొరబాబు డిమాండు చేశారు. పెరిగిన ధరలకు అనుగుణంగా రెమ్యూనరేషన్ చెల్లించాలన్నారు. అనారోగ్య సమస్యలతో వున్న వారికి, బాలింతలకు, దివ్యాంగులకు, ఏడాదిలోపు ఉద్యోగ విరమణ చేసే వారికి విధుల నుంచి మినహాయింపు ఇవ్వాలని జిల్లా కార్యవర్గ సమావేశం తీర్మానించింది. సిరిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఎస్టీయూ జిల్లా శాఖ ప్రథమ కార్యవర్గ సమావేశం దొరబాబు అధ్యక్షతన సోమవారం జరిగింది. తొలుత జిల్లా ప్రధాన కార్యదర్శి సరిదే సత్యపల్లంరాజు సంఘ కార్యకలాపాల నివేదికను సమర్పించారు. ఆర్థిక కార్యదర్శి నేరేడుమిల్లి సత్యనారాయణ ఆర్థిక నివేదికను, అభయ్ కన్వీనర్ ఆర్ఆర్‌కే ప్రసాద్, ఉపాధ్యాయ వాణి కన్వీనర్ చిక్కం మైనరుబాబు వార్షిక నివేదికలను సమావేశం ముందుంచారు. రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు నాగిరెడ్డి శివప్రసాద్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు చొప్పల రాంబాబు, మహిళా కన్వీనర్ వి.రత్నకుమారి, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు నల్లా రామకృష్ణ, పోలినాటి ప్రసాద్, అదనపు ప్రధాన కార్యదర్శులు జి.రాధాకృష్ణ, నిమ్మన సత్యనారాయణ, వీవీవీ సత్యనారాయణ, జె.భీమారావు, మహిళా కార్యదర్శి ఎన్ఎం గ్రేస్ అనేక అంశాలపై మాట్లాడారు. అయినవిల్లి మండల శాఖ ప్రతినిధులు దడాల రాజశేఖర్, పసుపులేటి శ్రీనివాసరావు, డి.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షుడు దొరబాబు

వృద్ధులు, దివ్యాంగుల కోసం
ఇంటి వద్దకే మొబైల్ ఓటింగ్ వాహనాలు

అమలాపురం టౌన్, మార్చి 25: వయసు 85 ఏళ్లు పైబడిన వారు, నడవలేని స్థితిలో ఉన్న దివ్యాంగులు ఓటు హక్కును వినియోగించుకోవడంలో పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని వారు ఇంటి వద్ద నుంచే ఓటు వేసేలా 'ఓట్ ఫ్రమ్ హోం' విధానాన్ని ఎన్నికల సంఘం చేపట్టిందని కలెక్టర్ హిమాన్షు శుక్లా తెలిపారు. ఎన్నికల్లో పోలింగ్ శాతం పెంచే దిశగా ఈ విధానాన్ని అమలులోకి తెచ్చిందన్నారు. వృద్ధులు, దివ్యాంగుల ఇళ్లకు మొబైల్ వాహనం పంపించి ఓటు హక్కును వినియోగించుకునేలా చర్యలు తీసుకున్నామన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకునేలా చూడడం ఎన్నికల కమిషన్ ప్రధాన లక్ష్యమన్నారు. 18ఏళ్లు నిండిన వారందరికీ ఓటు హక్కు కల్పించేందుకు ప్రత్యేక ఓటర్ల జాబితా సంక్షిప్త సవరణను పలుమార్లు పొడిగిస్తూ వచ్చిందన్నారు. నూతన మొబైల్ ఓటింగ్ వాహనం వృద్ధులు, దివ్యాంగుల ఇళ్లకు వచ్చి పోస్టల్ బ్యాలెట్ తరహాలోనే 'ఓట్ ఫ్రమ్ హోం' కార్యక్రమం చేపట్టామని, ఇందుకోసం ముందుగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. తొలుత వీరిని బూత్ లెవెల్ అధికారులు గుర్తిస్తారన్నారు. నడవలేని స్థితిలో కేంద్రానికి రాలేని ఓటర్లను గుర్తించి ఫారం-12(డి) ద్వారా ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారికి దరఖాస్తు చేయాలని, వాటిని పరిశీలించిన అనంతరం హోం ఓటింగ్‌కు అర్హులైన వారి జాబితా రూపొందిస్తారు. ఏ రోజు ఓటింగ్ వేయడానికి రావాలో అధికారులు ముందస్తు సమాచారం ఇస్తారని, ఆ రోజున బ్యాలెట్ పేపర్‌పై రహస్య ఓటింగ్‌కు ఏర్పాట్లు చేస్తారని, సీలు చేసిన బ్యాలెట్ పత్రాలను తహసీల్దారు కార్యాలయం ద్వారా రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి తరలిస్తారన్నారు. ఈ ప్రక్రియ అంతటినీ వీడియో ద్వారా చిత్రీకరిస్తారని కలెక్టర్ చెప్పారు.



మామిడికుదురు మండల టీడీపీ నాయకులతో సమావేశమైన జనసేన పి.గన్నవరం అభ్యర్థి గిడ్డి సత్యనారాయణ

సర్దుబాటులో...

- అసంతృప్తవాదులు, మిత్రపక్షాల నేతలతో అభ్యర్థుల మంతనాలు
- వైసీపీలో ఎంపీ బోస్, ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు మధ్య సయోధ్య
- తమ విజయానికి సహకరించాలంటూ అభ్యర్థుల వేడుకోలు

(అమలాపురం-ఆంధ్రజ్యోతి)

రానున్న సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులను ప్రధాన రాజకీయ పార్టీలు ప్రకటించాయి. దీంతో నియోజకవర్గాల్లో అసంతృప్తులు, బుజ్జగింపులు, సర్దుబాట్లు చేసుకునే పనిలో అభ్యర్థులు నిమగ్నమయ్యారు. మరో రెండు, మూడు రోజుల్లో ప్రచారం ప్రారంభించేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నారు. ఈ సమయంలో అభ్యర్థిత్వాల పట్ల అసంతృప్తితో ఉన్న ఆయా పార్టీల నాయకులతో పాటు టీడీపీ-జనసేన-బీజేపీ నాయకులను కలిసి తమ విజయానికి సహకరించాలంటూ అభ్యర్థులు కోరుతున్నారు. గత కొన్ని రోజులుగా ఈ తరహా పరిణామాలు చోటుచేసుకున్నాయి. ముఖ్య నేతలతో పాటు గ్రామాల్లో పట్టున్న నాయకులను కలిసి వారి మద్దతు కోరుతున్నారు.

అమలాపురం లోక్‌సభ నియోజకవర్గ టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి అభ్యర్థి గంటి హరీష్‌మాధుర్ తొలి విడతగా కోనసీమలోని రాజోలు, పి.గన్నవరం, ముమ్మిడివరం, కొత్తపేట నియోజకవర్గాల్లోని కొన్ని ప్రాంతాల్లో పర్యటించి ముఖ్య నేతలను కలిసి మద్దతు కోరారు. అమలాపురం అసెంబ్లీ ఉమ్మడి అభ్యర్థి అయితాబత్తుల ఆనందరావు టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులను వ్యక్తిగతంగా కలిసి తన విజయానికి కృషి చేయాలని అభ్యర్థిస్తున్నారు. అమలాపురంలోని బీజేపీ కార్యాలయానికి వెళ్లి కిసాన్‌మోర్చా జాతీయ నాయకుడైన నల్లా పవన్‌తో పాటు మోకా సుబ్బారావు తదితరులను కలిసి వారి మద్దతు కోరారు. జనసేనలోని కొందరు నాయకులను ఫోన్‌లోను, మరికొందరిని వ్యక్తిగతంగాను కలిసినట్టు సమాచారం. పి.గన్నవరం జనసేన అభ్యర్థి గిడ్డి సత్యనారాయణ నియోజకవర్గంలో మండలాలవారీగా టీడీపీ నేతలను కలుస్తూ వారితో సమావేశాలు నిర్వహిస్తున్నారు. సోమవారం మామిడికుదురు టీడీపీ నాయకులతో జడ్పీ మాజీ చైర్మన్ నామన రాంబాబు ఇంటి వద్ద జరిగిన సమావేశంలో గిడ్డి సత్యనారాయణ పాల్గొని నాయకులు మద్దతు కోరారు. రాజోలు జనసేన అభ్యర్థి దేవ వరప్రసాద్ నియోజకవర్గంలోని టీడీపీ మండల నాయకులు, జనసేన నాయకులను వ్యక్తిగతంగా కలిసి వారి మద్దతు కోరడంతో పాటు అసంతృప్తవాదులను బుజ్జగించే పనిలో నిమగ్నమయ్యారు.

వైసీపీలోనూ ఇదే తరహా పరిస్థితులు కొనసాగుతున్నాయి. అసంతృప్తవాదులతో చర్చలు జరిపి బుజ్జగిస్తున్నారు.ముఖ్యంగా రాజ్యసభ సభ్యుడు పిల్లి సుభాష్‌చంద్రబోస్, వైసీపీ ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు మూడు దశాబ్దాలుగా బద్ధ శత్రువులుగా మధ్య విషయం తెలిసిందే. వారిద్దరినీ ఎంపీ మిథున్‌రెడ్డి సోమవారం కలిపారు. రామచంద్రపురం వైసీపీ అభ్యర్థి విజయానికి కలిసి పనిచేసే విధంగా వారి మధ్య సయోధ్య కుదిర్చారు. రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ అమలాపురం నియోజకవర్గంలోని వైసీపీ శ్రేణులతో ఉప్పలగుప్తంలోను, అమలాపురం రూరల్ మండలాల నాయకులతో ఇందుపల్లి ఎ1 కన్వెన్షన్ హాలులో సమావేశమై దిశా నిర్దేశం చేశారు. ఇలా ఎక్కడికక్కడే సర్దుబాట్లు చేసుకుపోతున్నారు. అటు జనసేన, ఇటు టీడీపీ... మధ్యలో బీజేపీ కేడర్‌లను సమన్వయం చేసుకోవడం టీడీపీ-జనసేన అభ్యర్థులకు కత్తిమీద సాములా మారింది. ఒకరింటికి వెళ్లి మరొకరి ఇంటికి వెళ్లకపోతే వివాదాలు మొదలవుతాయన్న దృష్ట్యా ఆచితూచి అడుగులు వేస్తూ ముందుకు సాగుతున్నారు.



పి.గన్నవరం నియోజకవర్గ సమావేశంలో మాట్లాడుతున్న టీడీపీ నేత నామన రాంబాబు



అమలాపురం టౌన్/పి.గన్నవరం

హోలీ పండుగను జిల్లా అంతటా సోమవారం ఘనంగా జరుపుకున్నారు. అమలాపురం పట్టణంలోని పలు వీధుల్లో పిల్లలు, యువత, పెద్ద తారతమ్యం లేకుండా ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుని సందడి చేశారు. (పై చిత్రం), పి.గన్నవరం మండలం లంకల గన్నవరంలో అమ్మకు రంగులు పూస్తున్న చిన్నారులు (కింది చిత్రం)



ఎలా జరిగింది?

- గామన్ బ్రిడ్జిపై వాహన రాకపోకలు నిలుపుదల
- వంతెనను పరిశీలించిన ఆర్‌డీసీ అధికారులు


గామన్ వంతెనపై కుంగిన ప్రాంతాన్ని పరిశీలిస్తున్న ఆర్‌డీసీ సిబ్బంది


కుంగిన ప్రాంతం వద్ద దిగబడిపోయిన రోడ్డు


గామన్ వంతెనపై ఒకవైపు మాత్రమే రాకపోకలు సాగిస్తున్న వాహనాలు

కొవ్వూరు, మార్చి 25: కొవ్వూరు-రాజమహేంద్రవరం మధ్య అఖండ గౌతమీ గోదావరినదిపై ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాలను కలుపుతూ నిర్మించిన నాలుగులైన్ల గ్రామన్ వంతెన కుంగింది. దీంతో వంతెనపై కొవ్వూరు నుంచి రాజమహేంద్రవరం వైపు వెళ్లే మార్గంలో వాహనరాకపోకలను రెండోరోజు పూర్తిగా నిలుపుదల చేశారు. రాజమహేంద్రవరం నుంచి కొవ్వూరు వైపు వచ్చే మార్గంలో మాత్రమే రెండు వైపులా వాహన రాకపోకలను అనుమతిస్తున్నారు. బ్రిడ్జిపై కుంగిన ప్రాంతాన్ని రోడ్డు డెవలప్‌మెంటు కార్పొరేషన్(ఆర్‌డీసీ) అధికారులు సోమవారం పరిశీలించారు. వంతెనపై 50 నుంచి 53వ స్తంభం వరకు అధికారుల బృందం పరిశీలించింది. వాహనాల రాకపోకల సమయంలో వైబ్రేషన్ అధికంగా రావడాన్ని గమనించిన గామన్ బ్రిడ్జి టోల్‌గేట్ నిర్వహణ సిబ్బంది ముందస్తు జాగ్రత్త చర్యగా ఆదివారం సాయంత్రం నుంచి వంతెనపై మరమ్మతులకు గురైన మార్గంలో పూర్తిగా రాకపోకలు నిలుపుదల చేశారు. ఆర్‌డీసీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీకాంత్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు బీఏ వర్మ, కొవ్వూరు సీఐ వి.జగదీశ్వరరావు కుంగిన ప్రాంతాన్ని పరిశీలించారు. వంతెనపై నిబంధనలకు విరుద్ధంగా భారీ వాహనాలు రాకపోకలు సాగించడం, వంతెన చెంతనే భారీ యంత్రాలతో ఇసుక డ్రెడ్జింగ్ చేపట్టడంతో వంతెనలు మరమ్మతులకు గురవుతున్నాయి. ఇప్పటికే కొవ్వూరు-రాజమహేంద్రవరం పాత రైలు వంతెన (హేవ్‌లాక్ బ్రిడ్జి)ను మూసివేశారు. ఆసియాలోనే పొడవైన వంతెనలలో రెండోదిగా పేరుగాంచిన రోడ్డు కం రైలు వంతెన దీనస్థితికి చేరుకుంది. వంతెనకు ఇటీవల తాత్కాలిక మరమ్మతులు చేపట్టి కేవలం కార్లు, ద్విచక్ర వాహనాలు, పల్లెవెలుగు ఆర్టీసీ బస్సులు, స్కూల్ బస్సులకు మాత్రమే రాకపోకలు సాగించేలా అనుమతులు ఇచ్చారు. భారీ వాహనాలతోపాటు, ఆర్టీసీ ఎక్స్‌ప్రెస్ సర్వీసులను నిలుపుదల చేస్తూ ఆంక్షలు విధించారు. మూడు, నాలుగో బ్రిడ్జిలు ఆర్చ్ ఆకారంలో ఉన్న రైలు వంతెన(గామన్ వంతెనలు) గామన్ వంతెనను 2007లో సుమారు రూ.808 కోట్లతో నిర్మాణం ప్రారంభించారు. 2015 గోదావరి మహా పుష్కరాల సమయంలో కొవ్వూరు, రాజమహేంద్రవరంలకు గోదావరి పుష్కర స్నానాలకు వచ్చే భక్తులకు అసౌకర్యం కలుగకుండా అప్పటి ప్రభుత్వం హడావుడిగా వంతెనపై రాకపోకలను ప్రారంభించింది. అప్పటి నుంచి రోజుకు సగటున 20 వేల వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి. రోడ్డు కం రైలు బ్రిడ్జిపై భారీ వాహనాలను పూర్తిగా నిషేధించడంతో గామన్ వంతెనపై రాకపోకలు పెరిగాయి. ఈనెల 24న సాయంత్రం వంతెనపై 52వ స్తంభం వద్ద వైబ్రేషన్స్ అధికంగా రావడాన్ని గుర్తించిన సిబ్బంది వంతెనపై ఒకవైపు వాహన రాకపోకలను ముందస్తు జాగ్రత్త చర్యగా నిలుపుదల చేశారు. ఒకవైపు మాత్రమే వాహనాలను అనుమతించడంతో ట్రాఫిక్ ఇబ్బందులు తప్పడం లేదు. భారీ వాహనాలు ఓవర్‌లోడ్ రాకపోకలు సాగించడంతో వంతెన జాయింట్లవద్ద యాక్సన్ బేరింగ్‌లు దెబ్బతినడంగాని, స్ప్రింగ్స్ కట్ అవ్వడంగాని జరిగి ఉండవచ్చునని భావిస్తున్నారు. మరోవైపు వంతెనకు అనుకుని గోదావరి నదిలో యంత్రాలతో డ్రెడ్జింగ్ చేపట్టి ఇసుక తవ్వకాలు చేపట్టడం ఓ కారణంగా భావిస్తున్నారు. ఏదైనా నిపుణుల బృందం వచ్చి పరిశీలించిన తరువాత గాని ఏ విషయాన్ని చెప్పలేమని అధికారులు చెబుతున్నారు. ఆర్‌డీసీ ఈఈ శ్రీకాంత్ మాట్లాడుతూ గామన్ వంతెనపై కొవ్వూరు నుంచి రాజమహేంద్రవరం వైపు వెళ్లే మార్గంలో 52వ స్తంభం వద్ద అధికంగా వైబ్రేషన్స్ రావడంతో ముందస్తు జాగ్రత్త చర్యగా వంతెనపై ఒకవైపు రాకపోకలు నిలుపుదల చేశామన్నారు. బ్రిడ్జి స్ట్రక్చర్‌కు ఎటువంటి ప్రమాదం లేదని, భారీ వాహనాల రాకపోకలతో జాయింట్ల వద్ద యాక్సన్ బేరింగ్‌లు దెబ్బతిని ఉండవచ్చునని భావిస్తున్నామన్నారు. హైదరాబాద్ నుంచి నిపుణుల బృందం వస్తోందని, వంతెనను పరిశీలించి సమస్య ఉంటే మరమ్మతులు చేపట్టి వాహనరాకపోకలను అనుమతిస్తుందని చెప్పారు.

పిఠాపురం నుంచి పవన్ ఎన్నికల శంఖారావం

- 30నుంచి ప్రచారం ప్రారంభం
- మూడు రోజులు ఇక్కడే
- ఉగాది వేడుకల్లో పాల్గొంటానని వెల్లడి



పిఠాపురం, మార్చి25: జనసేన అధినేత పవన్‌కల్యాణ్ తాను పోటీ చేస్తున్న కాకినాడజిల్లా పిఠాపురం నియోజకవర్గం నుంచే ఎన్నికల శంఖారావం పూరించనున్నారు. ఈనెల 30వ తేదీ నుంచి ప్రచారం ప్రారంభించనున్నారు. మూడు రోజులపాటు ఇక్కడే ఉండి పలు సమావేశాల్లో పాల్గొంటారు. ఉగాది వేడుకలను ఇక్కడే జరుపుకుంటారు. మంగళగిరిలోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో పవన్‌కల్యాణ్ సోమవారం పార్టీ ముఖ్యనేతలతో సమావేశమయ్యారు. ఇందులో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. 30వ తేదీన ఎన్నికల శంఖారావాన్ని పూరించేందుకు సిద్ధమయ్యారు. పిఠాపురం కేంద్రంగానే రాష్ట్రవ్యాప్త ప్రచారానికి వెళ్తానని, అందుకు అనుగుణంగా ప్రచారం షెడ్యూల్స్ ఉండాలని సూచించారు. మూడు విడతలుగా ప్రచారం చేయాలని నిర్ణయించారు. ప్రతి విడతలో జనసేన పోటీచేసే నియోజకవర్గాలకు వెళ్లేలా షెడ్యూల్స్ ఉండాలని తెలిపారు.

పిఠాపురంలో పర్యటన ఇలా

పిఠాపురం నియోజకవర్గానికి 30వ తేదీన చేరుకునే పవన్‌కల్యాణ్ అష్టాదశ శక్తి పీఠాల్లో దశమశక్తి పీఠం అధిష్ఠాన దేవతయిన పురుహూతికాఅమ్మవారిని దర్శించుకుంటారు. అక్కడే వారాహి వాహనానికి పూజలు నిర్వహిస్తారు. అనంతరం దత్తపీఠాన్ని దర్శించుకుంటారు. అప్పటినుంచి మూడురోజులపాటు పిఠాపురం నియోజకవర్గంలోనే ఉండి పార్టీ నాయకులతో అంతర్గత సమావేశాలు జరుపుతారు. క్రియాశీలక కార్యకర్తలతో మండలాల వారీగా సమావేశాలు నిర్వహిస్తారు. కూటమిలో భాగస్వాములైన తెలుగుదేశం, బీజేపీ నాయకులతో భేటీకి ఏర్పాట్లు చేస్తున్నారు. మొదటి సమావేశం ఉప్పాడలో జరుగుతుంది. నియోజకవర్గంలోని బంగారుపాప దర్గా సందర్శనతోపాటు క్రైస్తవ పెద్దలతో జరిగే సమావేశాల్లో పాల్గొంటారు. సర్వమత ప్రార్థనల్లో పాల్గొంటారు. ఉగాది వేడుకలను పిఠాపురం నియోజకవర్గంలోనే నిర్వహించుకోవాలని పవన్‌కల్యాణ్ నిర్ణయించుకున్నారు. పవన్ పర్యటన ఖరారు కావడంతో జనసేన నాయకులు ఏర్పాట్లు చేయడంలో నిమగ్నమయ్యారు. మూడురోజుల పర్యటనలో ఒక బహిరంగ సభ నిర్వహించాలని భావిస్తున్నట్లు సమాచారం. ఇందుకు సంబంధించి అధికారికంగా నిర్ణయం తీసుకోవాల్సి ఉంది.

వెంకటేశ్వరుడి కల్యాణంలో అపశృతి

- యువకుడు బహిర్భూమికి వెళ్లే సమయంలో గొడవ
- కత్తులతో పొడిచి యువకుడి హత్య
- మరో ఇద్దరి యువకులకు తీవ్ర గాయాలు
- భద్రాచలానికి చెందిన ఆరుగురు యువకుల దాడి
- పరారీలో నిందితులు


మృతి చెందిన సాయికుమార్

ఎటపాక, మార్చి 26 : అల్లూరి జిల్లా ఎటపాక మండలం వెంకటరెడ్డిపేటలోని శ్రీ వెంకటేశ్వరస్వామి కల్యాణంలో అపశృతి చోటుచేసుకుంది. బహిర్భూమికి వెళ్లే సమయంలో గొడవజరిగి అది పెద్దదిగా మారి యువకుని హత్యకు దారి తీసింది. ఈ ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. ఎటపాక మండలం వెంకటరెడ్డిపేటకు చెందిన స్థానిక యువకుడైన కొరిమి సాయి మధ్యాహ్నం సమయంలో వెంకటేశ్వరుడి ఆలయం సమీపంలోని జామాయిల్ తోటవైపు బహిర్భూమికి వెళ్లాడు. అదే జామాయిల్ తోటలో భద్రాచలం పట్టణానికి చెందిన ఆరుగురు యువకులు ఆహార పదార్థాలను తింటున్నారు. ఆవైపు బహిర్భూమికి వెళ్లేసాయిని చూసి భద్రాచలంనకు చెందిన ఆరుగురు యువకులు ఇటువైపు ఎందుకు వచ్చావు రా.. అంటూ స్థానికుడైన సాయివద్ద నుంచి వాటర్‌బాటిల్ లాక్కుని, ఇష్టానుసారం దుర్భాషలాడుతూ గొడవపడి తిట్టి పంపారు దాంతో సాయి తన స్నేహితులైన అజ్మీర సాయికుమార్, నక్కిన పోయిన శ్రీనును వెంట తీసుకుని వారి వద్దకు వెళ్లాడు. ఈనేపథ్యంలో రెండు గ్రూపుల యువకులు ఘర్షణ పడ్డారు. అనంతరం బాహాబాహికి దిగారు. ఈ నేపథ్యంలో భద్రాచలం పట్టణానికి చెందిన ఓ యువకుడి వద్ద బటన్ కత్తి ఉండడంతో అజ్మీర సాయికుమార్‌పై కత్తి పోట్లు పొడిచాడు. తీవ్రంగా గాయపడ్డ సాయిని ఆసుపత్రికి తరలిస్తుండగా మృతి చెందాడు.సాయికుమార్ స్నేహితులైనసాయి, నక్కినపోయిన శ్రీనులపై ఆరుగురు యువకులు కత్తులతో దాడి చేసే ప్రయత్నం చేశారు. అయితే వారు తప్పించుకోవడంతో చేతులపై తీవ్రగాయా లయ్యాయి. గాయపడ్డ యువకులను ఆసుపత్రికి తరలించారు. మృతి చెందిన సాయికుమార్‌ది రాంగోపాలపురం తండా, పదో తరగతి చదువుతున్నాడు. ఆరుగురు నిందితులు పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. పోలీసులు హత్యపై దర్యాప్తు చేస్తున్నారు. ఎన్నికల వేళ, అందులోను ఆధ్యాత్మిక ప్రదేశం చోట హత్య జరగడంపై వెంకటేశ్వరుడి కల్యాణానికి విచ్చేసిన భక్తులు భయందోళనకు గురయ్యారు. మద్యంమత్తులో దాడి చేసినట్లు జోరుగా ప్రచారం సాగుతోంది. ఇటీవల భద్రాచలం పట్టణానికి చెందిన కొందరు పొరుగున ఉన్న ఎటపాకను అడ్డాగా మార్చుకు ంటూ గంజాయి సేవిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. అలాగే ఎటపాకను అన్నీ అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మార్చుకుంటున్నారు. ఇదే నేపథ్యంలో గంజాయి మత్తులోనే యువకులు దాడులకు తెగబడుతున్నట్లు విమర్శలు లేకపోలేదు. పోలీసులు, నిఘా వ్యవస్థలు దృష్టి సారించాలని స్థానికులు కోరుతున్నారు.

ఏలేరు కాలువలో పడి వృద్ధుడి మృతి

పెద్దాపురం, మార్చి 25: ఏలేరు కాలువలో పడి వృద్ధుడు మృతి చెందిన సంఘటన కాకినాడజిల్లా పెద్దాపురం మండల పరిధిలోని చద లాడ గ్రామంలో ఆలస్యంగా వెలుగుచూసింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన తాడాల సూర్యనారాయ ణ (70) గత రెండు రోజులుగా కనిపించడంలేదు. బంధువులు ఇంటికి వెళ్లాడేమో అని కుటుంబ సభ్యులు అనుకున్నారు. బంధువుల ఇంటికి వెళ్లలేదని కుటుంబ సభ్యులు నిర్ధారించుకుని అతని కోసం గాలించడం మొదలుపెట్టారు. సోమవారం ఉదయం ఏలేరు కాలువలో ఒక మృత దేహం తేలుతూ స్థానికులకు కనిపించడంతో పోలీసులకు గ్రామస్థులు సమాచారం అందించారు. మృతదేహాన్ని బయటకుతీసి అది సూర్యనారాయణదిగా గుర్తించారు. మృతుడికి కుమారుడు, కోడలు ఉన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టమ్ నిమిత్తం పెద్దాపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ విషయంపై ఎస్‌ఐ సురేష్ కేసును నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

'ప్రజలు సుఖశాంతులతో ఉండాలి'

దేవరపల్లి, మార్చి 25: ప్రపంచంలోని ప్రజలు సుఖశాంతులతో ఉండా లని, మరియమ్మతల్లి దీవెనలు అన్ని వర్గాల ప్రజలకు కలుగుతాయని ఏలూరు పీఠాధిపతి పొలిమేర జయరావు అన్నారు. మండలంలోని గౌరీపట్నంలో నిర్మలగిరి మేరీమాత ఉత్సవాలు సోమవారం ముగిశాయి. ఈ సందర్భంగా నిర్మలగిరిని విచ్చేసిన జయరావుకు పుణ్యక్షేత్ర డైరెక్టర్ జాన్‌పీటర్, ఫాదర్లు స్వాగతం పలికారు. ఆయన నిర్మలగిరి మందిరం వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. భక్తుల నుంచి దివ్యబలిపూజలు ఆశీర్వచనాలు చేశారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పుణ్యక్షేత్రానికి కులమతాలకు అతీతంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చి మేరీమాతను దర్శించుకుని మొక్కుబడులు తీర్చుకోవడం ఆనందకరమన్నారు. పుణ్యక్షేత్రానికి వేల సంఖ్యలో భక్తులు పోటెత్తారు. కార్యక్రమంలో పాదర్లు అరోణ, మోజేష్, బాలరాజు, ఇమ్మానియేలు, ధర్మరాజు, తదితరులు పాల్గొన్నారు.

ఫెన్సింగ్‌లో నైపుణ్యాలు సాధించాలి

- జీఎస్‌ఎల్‌లో జాతీయ సబ్ జూనియర్ ఫెన్సింగ్ పోటీలు
- 29 రాష్ట్రాల నుంచి పోటీలకు వచ్చిన క్రీడాకారులు


కత్తి యుద్ధం పోటీల్లో తలపడుతున్న క్రీడాకారులు

రాజానగరం, మార్చి 25: కత్తి యుద్ధం ఏషియన్ గేమ్స్‌లో కాంస్య పతకం సాధించిన యోధురాలు(ఫెన్సర్)మొదటి భారతీయ వనిత సీఏ భవానీదేవిని స్ఫూర్తిగా ఫెన్సింగ్ (కత్తియుద్ధం)క్రీడలో నైపుణ్యాలు సాధించాలని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ఆచార్య కె.పద్మరాజు సబ్‌జూనియర్ ఫెన్సర్లకు పిలుపునిచ్చారు. యువజన, సాంస్కృతికశాఖ ఎఫ్ఏఏపీ(ఫెన్సింగ్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్) ఆధ్వర్యంలో 25వ జాతీయ సబ్ జూనియర్ ఫెన్సింగ్ చాంపియన్ షిప్ పోటీలు జీఎస్ఎల్ ప్రాంగణంలో సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. నన్నయ వీసీ పద్మరాజు, జీఎస్ఎల్ వైద్య విద్యా సంస్థల మెంటార్ డాక్టర్ గన్ని భాస్కరావు ముఖ్యఅతిథులుగా విచ్చేసి పోటీలను ప్రారంభించారు. అనంతరం డాక్టర్ గన్ని బాస్కరరావు మాట్లాడుతూ ప్రత్యర్థిపై దాడిచేయడం, కాపాడుకోవడంలో శారీరక చురుకుతనంతో పాటు, బుద్ధి కుశలత ఎంతో ముఖ్యమని, ఈ రెండింటినీ సమన్వయం చేసుకున్న వారు ఫెన్సింగ్‌లో ఉత్తమ ప్రమాణాలు సాధించగలరని చెప్పారు. సీనియర్ నేషనల్ ఫెన్సర్, ఎఫ్ఏఏపీ రాష్ట్ర కార్యదర్శి జీవీస్వీ కృష్ణభగవాన్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 29 రాష్ట్రాల నుంచి 10నుంచి 14 ఏళ్ల వయసున్న 250 మంది బాలికలు, 271 మంది బాలురు, 160 మంది కోచ్‌లు, మేనేజర్లు, టెక్నీషియన్లు ఫెన్సర్ల తల్లిదండ్రులు ఈ పోటీలకు హాజరైనట్లు చెప్పారు. మాజీ సెక్రటరీ, అసోసియేషన్ మెంటార్ ఎన్.సురేష్‌బాబు మాట్లాడుతూ ప్రతి ఇద్దరి మధ్య 3 నిమిషాలు వంతున నిమిషం వ్యవధితో వెంట వెంటనే మూడుసార్లు పోటీ ఉంటుందన్నారు. 15 పాయింట్లు సాధించిన వారు విజేతలని, పోటీల్లో నైపుణ్యాలను కచ్చితంగా గుర్తించడానికి ఎలక్ట్రానిక్ పరికరాలు ఉపయోగిస్తున్నామని, ఈ చాంపియన్‌షిప్‌లో విజేతలకు బంగారు, వెండి, కాంస్య పతకాలు బహుమతులుగా అందజేయనున్నట్లు చెప్పారు.

సత్యదేవుడిని దర్శించుకున్న ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి



అన్నవరం, మార్చి 25: ప్రముఖ పుణ్యక్షేత్రమైన సత్యదేవుడి సన్నిధిలో సోమవారం ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కామేశ్వరరావు కుటుంబసభ్యులతో స్వామిని దర్శించి ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఆయనకు ఆలయ పీఆర్వో కృష్ణారావు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. దర్శనానంతరం వేదపండితులు వేదాశీర్వచనాలు అందజేశారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ కంచి మూర్తి, ఏపీఆర్వో గణపతిరావు తదితరులున్నారు.

నేడు హుండీల ఆదాయం లెక్కింపు

సత్యదేవుడి సన్నిధికి విచ్చేసిన భక్తులు హుండీలలో సమర్పించిన కానుకలను మంగళవారం లెక్కించనున్నారు. ప్రత్యేక విధులు కేటాయించిన సిబ్బంది అంతా హుండీల లెక్కింపునకు హాజరుకావాలని ఈవో రామచంద్ర మోహన్ సర్క్యులర్ జారీ చేశారు.

28నుంచి ఖోఖో చాంపియన్‌షిప్ పోటీలు

- కిర్లంపూడిలో ముగిసిన శిక్షణ
- ఆంధ్రప్రదేశ్ జట్టు ఎంపిక

కిర్లంపూడి, మార్చి 25: ఈనెల 28 నుంచి ఏప్రిల్ 1వరకు ఢిల్లీలో 56వ అఖిలభారత జాతీయ సీనియర్స్ ఖోఖో చాంపియన్‌షిప్ పోటీలు జరగనున్నాయి. ఈనెల 14 నుంచి కాకినాడజిల్లా కిర్లంపూడి హైస్కూల్‌లో ఆంధ్రప్రదేశ్ బాలికల జట్టుకు ఇస్తున్న శిక్షణ సోమవారంతో ముగిసింది. కిర్లంపూడిలో జరిగిన శిక్షణ శిబిరానికి విజయనగరం, వైజాగ్, తూర్పు, పశ్చిమగోదావరి, కృష్ణా, ప్రకాశం, నెల్లూరు, కర్నూల్ జిల్లాలకు చెందిన క్రీడాకారులు శిక్షణా శిబిరంలో పాల్గొన్నారు. వారికి పూర్తిస్థాయి శిక్షణ ఇచ్చిన అనంతరం తుది జట్టును ఎంపిక చేశారు. ఈసందర్భంగా జరిగిన ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఏపీ ఖోఖో అసోసియేషన్ చీఫ్ పాటర్నర్ పెంటకోట నాగబాబు, జిల్లా ఖోఖో అసోసియేషన్ ఉపాధ్యక్షుడు చదలవాడ బాబి, జాన్ మోజేష్, దాడి గోవింద్ హాజరయ్యారు. జట్టు కోచ్‌గా అంతర్జాతీయ రైల్వే క్రీడాకారుడు కర్రి శ్రీనివాసరావు, అసిస్టెంట్ కోచ్‌గా కెవెల్ పాపారావు వ్యవహరించనున్నారు. ఆంధ్రప్రదేశ్ బాలికల జట్టుకు పి.చక్రఅనూష, ఈ.హేమావతి, కె.కుమారి, ఎస్.అనురాధ, డి.శివనాగలక్ష్మి, డి.లఖిల, పి.రేవతి, కె.రమ్య, బి.శిరీష, వి.మోహనసత్యసింధు, పి.హేమ, వి.ప్రీతిరోజ్, ఎం.దివ్యశ్రీ, ఎం.అక్షయ, కె.చైతన్య ఎంపికయ్యారు. కార్యక్రమంలో కె.పట్టాభిరామ్, ఎం.సీతారామిరెడ్డి, పూర్వ జాతీయ క్రీడాకారులు పాల్గొన్నారు.

అనపర్తిలో టీడీపీకి 22 మంది నాయకుల రాజీనామా

- అనపర్తి సీటు మారిస్తే సహాయ నిరాకరణకు సిద్ధమంటూ ప్రకటన


రాజీనామా లేఖలను చూపుతున్న అనపర్తి నియోజకవర్గ టీడీపీ నాయకులు

అనపర్తి, మార్చి 25: తూర్పుగోదావరి జిల్లా అనపర్తి అసెంబ్లీ సీటును పొత్తుల్లో భాగంగా బీజేపీకి కేటాయిస్తున్నారంటూ వస్తున్న వార్తల నేపథ్యంలో అనపర్తిలో టీడీపీ శ్రేణులు భగ్గుమంటున్నాయి. అధిష్టానం స్పష్టమైన ప్రకటన చేయాలని అనపర్తి సీటు టీడీపీ నాయకుడు నల్లమిల్లి రామకృష్ణారెడ్డిదేనని అధిష్టానం ప్రకటన చేయాలంటూ ఆదివారం పార్టీ నాయకులు డిమాండ్ చేసినప్పటికీ అధిష్టానం నుంచొ స్పష్టత రాకపోవడంతో సోమవారం అనపర్తి నియోజకవర్గం లోని నాలుగు మండలాల పార్టీ అధ్యక్షులతోపాటు జిల్లా, రాష్ట్ర కమిటీల్లో పొందిన పదవులకు సుమారు 22మంది రాజీ నామాలు చేశారు. రాజీనామా లేఖలను రాజమహేంద్రవ రంలోని టీడీపీ జోన్-2 కార్యాలయంలో కోఆర్డినేటర్ సుజయ్‌కృష్ణ రంగారావుకు అందజేశారు. అనపర్తి టికెట్ ముందుగా ప్రకటించిన విధంగా టీడీపీకే ఇవ్వాలని అలాకాకుండా మార్చుచేస్తే వచ్చే ఎన్నికలలో నియోజకవర్గంలో పార్టీ నాయకులు శ్రేణులు సహాయనిరాకరణ చేపడతామనివారు పేర్కొన్నారు.

కన్నుల పండువగా నరసింహుడి శ్రీ పుష్పయాగం


శ్రీ లక్ష్మీనరసింహస్వామికి శ్రీ పుష్పయాగం నిర్వహిస్తున్న దృశ్యం

కోరుకొండ, మార్చి 25: కోరుకొండ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు(5 రోజులు) ముగిసిన తర్వాత ఆరోరోజు సోమవారంరాత్రి స్వామివారికి పర్యాంగ సయనోత్సవం(శ్రీ పుష్పయాగం) కన్నుల పండువగా జరిగింది. ఆలయ అనువంశక ధర్మకర్త పరాసర రంగరాజ భట్టర్, అన్నవరం దేవస్థానం అధికారుల ఆధ్వర్యంలో ఆగమ బ్రహ్మ పాణింగపల్లి పవన్‌కుమార్ ఆచార్యులు, పెద్దింటి, పెదపాటి, పెరవళి, అనువంశక అర్చకస్వాములు శ్రీ పుష్పయాగాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారిని ప్రత్యేక పల్లకీలో ఆశీనులను చేసి ఆలయం చుట్టూ ద్వాదశ ప్రదక్షిణలు చేయించారు. ఈ సందర్భంలో స్వామికి 11 రకాల పండ్లు, పుష్పాలతో నివేదన చేశారు. అనంతరం 12 రకాల ఆహార పదార్థాలతో 12 నివేదనలు సమర్పించారు. కార్యక్రమంలో కోరుకొండ పరిసర ప్రాంతాల భక్తులు, ధర్మకర్తలు, అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

అరకు పార్లమెంటు పరిధిలో సామాజిక పోరు

- ఒకే సామాజిక వర్గం నుంచి కొత్తపల్లి గీత, చెట్టి తనూజ

రంపచోడవరం, మార్చి 25: అరకు పార్లమెంటు నియోజవర్గంలో ప్రధాన పార్టీల మధ్య పోరు ఒకే సామాజికవర్గం మధ్య పోరుగా మా రింది. ఇక్కడ బీజేపీ, టీడీపీ, జనసేన కూటమి అభ్యర్థిగా కొత్తపల్లి గీత, వైసీపీ నుంచి చెట్టి తనూజారాణి తలపడుతున్నారు. వీరు ఇరువురూ కూడా వాల్మీకి సామాజికవర్గం కావడంతో పోరు రసవత్తరంగా మారనున్నది. ఈ పార్లమెంటు నియోజకవర్గంలో రంపచోడవరం, అరకు, పాడేరు సెగ్మెంట్లలో మాత్రమే అధిక సంఖ్యలో వాల్మీకి సామాజికవర్గం ఉంది. తక్కిన నాలుగు సెగ్మెంట్లలో ఈ సామాజికవర్గం సంఖ్య అతి తక్కువగానే ఉంది. ఒకే సామాజికవర్గానికి చెందిన ఇద్దరు పోటీ పడితే వారి విజయాన్ని నిర్దేశించేది మాత్రం ఇతర సామాజిక రాజకీయ అంశాలే! కాగా ఈ ఇరువురి మధ్య పోరును ఏఏ అంశాలు నిర్దేశిస్తాయన్నది చర్చనీయాంశంగా మారింది. గతంలో వైసీపీ నుంచి ఎంపీగా నిలిచి నియోజకవర్గంలో పరిచయాలు ఉండటం, బీజేపీలో చేరి పలు సామాజిక కార్యక్రమాల్లో పాల్గొంటూ ఉనికి చాటుకుంటున్న కొత్తపల్లి గీత విజయావకాశాలపై ధీమాగా ఉన్నారు. ఇక వైసీపీ అభ్యర్థి విషయంలో స్థానికతతో పాటు ఇతర సామాజిక అంశాలు కూడా తమకు కలిసి వస్తాయన్న ధీమాతో ఉన్నారు. ఏదిఏమైనా అరకు పార్లమెంటులో ఒకే సామాజికవర్గ పోరు రసవత్తరంగా మారనుంది.

కాకినాడ సాగరతీరంలో ఇండో-యూఎస్‌ఏ నావికాదళ విన్యాసాలు


- నేటి నుంచి 31 వరకు టైగర్ ట్రంప్
- ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్


సూర్యారావుపేట బీచ్‌లో ఇండో-యూఎస్‌ఏ విన్యాసాల ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న ఎస్పీ సతీష్‌కుమార్

సర్పవరం జంక్షన్, మార్చి 25: కాకినాడ సాగరతీరంలో ఈనెల 26 నుంచి 31 వరకు భారత్- అమెరికా దేశాల సంయుక్త నావికా దళ విన్యాసాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ ఎస్.సతీష్‌కుమార్ తెలిపారు. ఇండియా-యూఎస్‌ఏ ఆధ్వర్యంలో సూర్యారావుపేట నేవెల్ ఎన్‌క్లేవ్ ప్రాంతంలో నిర్వహించనున్న టైగర్ ట్రంప్ విన్యాసాల ఏర్పాట్లను నావికా దళాల అధికారులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేవెల్ ఎన్‌క్లేవ్ పరిధిలో ఆరు రోజుల పాటు జరిగే టైగర్ ట్రంప్ విన్యాసాల్లో నేవీ, ఆర్మీలు సంయుక్తంగా విన్యాసాలు నిర్వహిస్తాయన్నారు. సంయుక్త విన్యాసాల్లో భారతదేశ రక్షణ దళాలు, యూఎస్ రక్షణ బలగాలకు చెందిన అధికారులు, సిబ్బంది సుమారు 800 మంది వరకు పాల్గొంటారన్నారు. అలాగే యుద్ధనౌకలు, యుద్ధట్యాంకర్లతో, వైమానిక దళాలతో విన్యాసాలు జరుగుతాయన్నారు. దేశ రక్షణ, భారత భూభాగంలో టెర్రరిస్టులు, శత్రువులు సముద్రమార్గాన వచ్చి దాడి చేసినప్పుడు వారిని ఏవిధంగా ఎదుర్కోవాలి, ఉగ్రవాద నిర్మూలన, శత్రుదేశాలతో యుద్ధ సమయంలో చేసే విన్యాసాలు ఇక్కడ నిర్వహిస్తారన్నారు. ప్రతిష్ఠాత్మక విన్యాసాలు జరిగే సమయంలో మంగళవారం నుంచి ఈనెల 29 వరకు బీచ్ రోడ్డులో వాహనాల రాకపోకలపై ఆంక్షలు విధిస్తున్నట్లు తెలిపారు. ఉప్పాడ సెంటర్ నుంచి లైట్‌హౌస్ వరకు వాహనాలకు అనుమతి లేదన్నారు. అచ్చంపేట జంక్షన్‌మీదుగా పిఠాపురం వైపు వెళ్లేలాచర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమావేశంలో ఎస్‌డీపీవో హనుమంతరావు, కాకినాడరూరల్ సర్కిల్ సీఐ కె.శ్రీనివాస్, తిమ్మాపురం ఎస్‌ఐ రవీంద్రబాబు, నేవీ అధికారులు పాల్గొన్నారు.

రంప అటవీ డివిజన్లో ఇంటి దొంగలు

- 400కు పైగా టేకు చెట్లు నరికేసి 300కి పైగా తరలించేసిన వైనం
- ఇద్దరు తాగుబోతు దొంగల వాగ్వాదంతో భాగోతం బట్టబయలు
- రంగంలోకి దిగి నిగ్గుతేల్చిన అటవీశాఖ చీఫ్ కన్జర్వేటర్
- ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్సు, ఇతర టెక్నాలజీతో బాధ్యులను గుర్తించే చర్యలు


మిగిలిపోయిన కలపను కొలవడానికి వచ్చిన అటవీశాఖ అధికారులు, మిగిలిపోయిన టేకు కలప దిమ్మలు

రంపచోడవరం, మార్చి 25: అల్లూరి జిల్లా రంపచోడవరం అటవీశాఖ డివిజన్లో సుమారు 400కు పైగా టేకు చెట్లు అక్రమ నరికివేతకు గురికాగా వాటిలో సుమారు 300కు పైగా చెట్లు గల్లంతయ్యాయి. ప్రాథమిక సమాచారం ప్రకారం తరలిపోయిన చెట్ల విలువ సుమారు రూ.40 లక్షలు కాగా, సుమారు రూ.12 లక్షల విలువైన టేకు దిమ్మలను తరలింపు కోసం సిద్ధం చేసుకోగా ఇందులో భాగస్వాములైన ఇద్దరు తప్పతాగి తెచ్చుకున్న వాగ్వివాదం ఈ మొత్తం భాగోతాన్ని బట్టబయలు చేసింది. దీనిపై లోతుగా గమనిస్తే ఇదంతా అటవీశాఖలోని ఇంటి దొంగలందరూ తలాపాపం తిలా పిడికెడు అన్నచందంగా తేలింది. రాజమహేంద్రవరంలోని అటవీశాఖ చీఫ్ కన్జర్వేటర్ వై.శ్రీనివాసరెడ్డి నేరుగా రంగంలోకి దిగి జరిగిన అటవీ వినాశనంతోపాటు ఎంత విలువైన చెట్లు దొంగిలించబడ్డాయో నిగ్గుతేల్చారు. ఎవరిపాత్ర ఎంత ఉందో, ఇందుకు గల కారణాల నిగ్గు తేల్చేందుకు ఉమ్మడి తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాల్లోని ఆరుగురు డి.ఎఫ్.ఓ.లతో ఆరు కమిటీలను నియమించారు. రంపచోడవరం, మారేడుమిల్లి అటవీశాఖ రేంజ్ పరిధిలోని వెలుగుచూసిన ఈ భాగోతం పూర్వాపరాలు ఇలా ఉన్నాయి. రంపచోడవరం రేంజ్ మారేడుమిల్లి రేంజ్ పరిధిలో అటవీశాఖకు చెందిన టేకు ప్లాంటేషన్లు విస్తృతంగా ఉన్నాయి. వాస్తవానికి నిర్దేశిత కాలం అనంతరం ఆయా ప్లాంటేషన్లలో టేకు చెట్లను అటవీశాఖే నరికించి అనంతరం కొత్త ప్లాంటేషన్లను వేయిస్తోంది. రంపచోడవరం రేంజ్ పరిధిలోని దేవరపల్లి బీటు, మారేడుమిల్లి రేంజ్ పరిధిలోని మారేడుమిల్లి బీటులలో ఉన్న టేకు ప్లాంటేషన్లలో సుమారు 400కు పైగా టేకుచెట్లను అక్రమంగా నరికేసి, వాటిలో సుమారు రూ.40 లక్షలకు పైబడిన విలువ కలిగిన 300కు పైగా టేకు చెట్లను తరలించేశారు. ఎంతో పగడ్బందీగా చీపురు పుల్లను సైతం అడవి దాటకుండా కాపు కాసే అటవీ శాఖ రాణా(చెక్ పోస్టు)లను ఈ టేకు కలప దర్జాగా దాటిపోయింది. ఈ అటవీ సంరక్షణ కోసం ఏర్పాటుచేసిన బేస్ క్యాంపులలో తాత్కాలికంగా పనిచేస్తున్న వారే ఇందులో కీలకపాత్ర పోషించారని, వారిలో ఇద్దరు తప్పతాగి ఒకరిపై ఒకరు దొంగతనాలను ఆపాదించుకుంటూ వాగ్వాదానికి దిగడం ద్వారా వారు వెలగబెట్టిన భాగోతం మొత్తం బయటపడింది. ఇది తెలిసిన మరుక్షణం రాజమండ్రి ఫ్లయింగ్ స్క్వాడ్ డి.ఎఫ్.ఓ. ప్రాథమిక విచారణ జరిపి చీఫ్ కన్జర్వేటర్‌కు నివేదించారు. దీంతో చీఫ్ కన్జర్వేటర్ శ్రీనివాసరెడ్డి ఈనెల కొద్ది రోజుల క్రితం ఈ రెండు రేంజ్‌ల పరిధిలో పర్యటించారు. మొత్తంగా సుమారు రూ.50లక్షలకుపైగా అటవీ వినాశనం జరిగి, అటవీ సంపద దొంగతనానికి గురైందని గుర్తించారు.

నిగ్గుతేల్చడానికి ఆరు బృందాలు నియామకం

ఇక్కడ నరికివేయబడిన టేకు చెట్లు ఏఏ దారుల మీదుగా ఎక్కడకు వెళ్లిపోయాయో, ఎవరెవరు ఇందులో భాగస్వాములుగా ఉన్నారో, క్షేత్రస్థాయి నుంచి డివిజన్‌స్థాయి వరకూ అధికారులు, సిబ్బంది పోషించిన పాత్రలను నిగ్గుతేల్చాలని రాజమహేంద్రవరం ఫ్లయింగ్ స్క్వాడ్ డీఎఫ్‌వో, కాకినాడ డీఎఫ్‌వో, భీమవరం డీఎఫ్‌వో, అమలాపురం డీఎఫ్‌వో, రాజమహేంద్రవరం డీఎఫ్‌వో, జంగారెడ్డిగూడెం సబ్‌డీఎఫ్‌ల ఆధ్వర్యంలో ఆరు బృందాలను నియమించారు. ఈ బృందాలు గత ఏడాది కాలంగా రంపచోడవరం డివిజన్‌పరిధిలో నమోదైన అన్నిరకాల కేసులను, ఆయా ప్లాంటేషన్లపై సాగిన అధికారుల పరిశీలనా నివేదికలను, ఆయా అధికారుల టూరు డైరీలను కూడా పరిశీలించాలని సి.సి.ఎఫ్ ఆదేశించారు. ఇంత పెద్దఎత్తున అటవీ వినాశనమే కాకుండా ప్రభుత్వ ఖజానాకు చేరాల్సి ఆదాయానికి నష్టం వాటిల్లడానికి పై నుంచి కింద వరకూ నిర్లక్ష్యం వహించిన అందరిపైనా చర్యలకు చీఫ్ కన్జర్వేటర్ రంగం సిద్ధం చేస్తున్నారు.

● పార్లమెంటు ఉమ్మడి అభ్యర్థి హరీ్‌షమాధుర్
● వాణిజ్యం విభాగం కార్యదర్శి ఉదయ్‌కు సత్కారం
● బూత్ ఇన్‌చార్జ్‌లు, సారథులతో వేగుళ్ల సమావేశం

తైక్వాండోలో రావులపాలెం విద్యార్థుల ప్రతిభ

రావులపాలెం, మార్చి 25: రావులపాలెంలోని తైక్వాండో విద్యార్థులు ఓవరల్ చాంపియన్‌షిప్ సాధించినట్లు కోచ్ లక్ష్మీసందీ‌ప్‌కిరణ్ తెలిపారు. ఈనెల24న మండపేట ఆశ్రమ పాఠశాలలో మదర్‌థెరిస్సా స్పోర్ట్స్ అండ్ సెల్ఫ్ డిఫెన్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి తైక్వాండో బెల్ట్ గ్రేడింగ్ పోటీల్లో ప్రతిభ కనబరిచారన్నారు. దీంతో ఈక్రీడాకారులను కోచ్ టి.వెంకటలక్ష్మి, టీఎల్ఎస్ కిరణ్‌లను ఎమ్మెల్యే జగ్గిరెడ్డి, సీఆర్‌సీ అధ్యక్షుడు తాడి నాగమోహనరెడ్డి, కార్యదర్శి కర్రి అశోకొరెడ్డి అభినందించారు.

వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దించడానికి ప్రజలు సిద్ధం: సుభాష్



టీడీపీలో చేరిన వారితో వాసంశెట్టి సుభాష్

కె.గంగవరం, మార్చి 25: వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని టీడీపీ రామచంద్రపురం నియోజకవర్గం అభ్యర్థి వాసంశెట్టి సుభాష్ అన్నారు. సోమవారం మాజీ సర్పంచ్ రావిపాటి వెంకట గణేష్ చౌదరి ఆధ్వర్యంలో దంగేరు శివారు గ్రామాల నుంచి తరలివచ్చిన 300 మంది వైసీపీ కార్యకర్తలకు సుభాష్ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు రావిపాటి వెంకట గణేష్ చౌదరి, రావిపాటి రవి, చుండ్రు వీవీఎస్ఎస్ చౌదరి, మరివాడ సూరిబాబు, దేవరపల్లి బుల్లి, మరివాడ చిన్నికృష్ణ, సలాది రమేష్, బలుసు శివప్రసాద్, శీరెడ్డి సత్తిబాబు, వెంటూరు వీర్రాఘవులు చౌదరి, ములకల రామచంద్రరావు, వాసంశెట్టి దుర్గారావు, ఒబిళిసేని సీతారామయ్య, దంగేటి నాగేశ్వరరావు, నీల శ్రీనివాసు, గన్ని శ్రీను, కొత్తపల్లి మొరార్జీ, జనసేన నాయకులు దేవరపల్లి చక్రి పాల్గొన్నారు.

‘రాష్ట్రాన్ని డ్రగ్స్ కేంద్రంగా మార్చిన జగన్’



మాట్లాడుతున్న తెలుగు మహిళ రాష్ట్ర నేతలు

అల్లవరం, మార్చి 25: వైసీపీ ఐదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని సీఎం జగన్ డ్రగ్ మాఫియా కేంద్రం మార్చేశారని తెలుగు మహిళా అధ్యక్షురాలు పెచ్చెట్టి విజయలక్ష్మి, మహిళా నేతలు ఆరోపించారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడారు. జగన్‌మోహన్‌రెడ్డి పాలనపై ధ్వజమెత్తారు. విశాఖపట్నంలో దొరికిన భారీ డ్రగ్ వైసీపీ నేత కూనం పూర్ణచంద్రరావుకు చెందినదేనన్నారు. దేశంలో గంజాయి ఎక్కడ దొరికినా ఆ మూలాలు జగన్ పాలన తీరును తెలియజేస్తుందన్నారు. పల్లెల్లోని కిళ్లీ షాపుల్లో గంజాయి, డ్రగ్స్ దొరుకుతున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విక్రయిస్తున్న నాసిరకం మద్యం తాగి సామాన్య కూలీలు అనారోగ్యపాలవుతున్నారన్నారు. సమావేశంలో మహిళా ప్రధాన కార్యదర్శి అధికారి జయలక్ష్మి, మాజీ జడ్పీటీసీ వేగిరాజు ప్రవీణ, గళ్ళ మీనాకుమారి, పోతుల నాగలక్ష్మి, తోట శ్రీదేవి, కాండ్రేగుల వాణిఅచ్యుతం, కడలి దుర్గావరలక్ష్మి, మామిడిశెట్టి గంగాదేవి, రాయుడు సత్యవాణి, దొమ్మేటి నాగవేణి పాల్గొన్నారు.

గ్రామాల్లో వృద్ధులకు అండగా ‘కమ్యూనిటీ కిచెన్’



కపిలేశ్వరపురం: మాట్లాడుతున్న గూడూరి సత్యనారాయణ

ఆలమూరు/కపిలేశ్వరపురం, మార్చి 25: మారుతున్న కాలమాన పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న వృద్ధులకు అండగా ఉండేందుకు కమ్యూనిటీ కిచెన్ అవశ్యత ఎంతైనా ఉందని విద్యాపెన్నిధి, రిటైర్డ్ ఇంజనీర్ గూడూరిసత్యనారాయణ పేర్కొన్నారు.హైదరాబాద్‌కు చెందిన కాకతీయ కమ్యూనిటీ ఫౌండేషన్ అధ్వర్యంలో సోమవారం ఆలమూరు మండలం కొత్తూరు, కపిలేశ్వరపురం మండలం వల్లూరుల్లో నిర్వహించిన అవగాహన సదస్సుల్లో ఆయన మాట్లాడారు. కుమారులు, కుమార్తెలు ఉద్యోగాల రీత్యా దూర ప్రాంతాలకు వెళ్లిపోవడం వల్ల గ్రామాల్లో ఉంటున్న పెద్దలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. అటువంటి వారికి కమ్యూనిటీ కిచెన్ ఎంతగానోఉపకరిస్తుందన్నారు. ఒంటరిగా జీవిస్తున్న వృద్ధులకు ఆహారాన్ని అందించే బాధ్యతను కమ్యూనిటీ కిచెన్ తీసుకుంటుందన్నారు. వల్లూరులో కమ్యూనిటీ కిచెన్ ప్రారంభించేందుకు నిర్ణయించి కమిటీని ఏర్పాటు చేశారు.వంటకు ఇల్లు ఇచ్చేందుకు దాత ముందుకు వచ్చారని కమ్మ సంఘ పెద్దలు తెలిపారు. మణికొండ కమ్మ సంఘం అధ్యక్షుడు కమ్మ బ్రహ్మాజీ చౌదరి, నాయకులు చావా వినయ్, శివశంకర్, తమ్మిన రఘు, కొత్తపేట నియోజకవర్గ కమ్మ సంఘం అధ్యక్షుడు త్రినాథరావు, నెక్కంటి శ్రీరాంజీ, కల్యాణ్, వెంకట్రావు, నెక్కంటి బుచ్చి రామారావు పాల్గొన్నారు.

కూటమి అభ్యర్థులకే ఎమ్మార్పీఎస్ మద్దతు

ఉప్పలగుప్తం, మార్చి25: మంద కృష్ణమాదిగ ఆదేశాల మేరకు కూటమి అభ్యర్థులకే వచ్చేఎన్నికల్లో మద్దతు ఉంటుందని ఎమ్మార్పీఎస్ సమావేశంప్రకటించింది. సోమవారంగొల్లవిల్లిలో సత్తాల దుర్గారావు అధ్యక్షతన ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ ముఖ్యనాయకుల సమావేశం జరిగింది. టీడీపీ హయాంలోనే మాదిగలకు న్యాయం జరిగిందని, చంద్రబాబు సీఎంగా వస్తేనే పూర్తిస్థాయిలో మేలు చేకూరుతుందని నాయకులు వక్కాణించారు.కూటమి అభ్యర్థులు అయితాబత్తుల ఆనందరావు, గంటి హరీష్ విజయానికి దండోరా నాయకులు కృషిచెయ్యాలని తీర్మానించారు. పలివెల రాంబబు, వంగలపూడి నరసింహమూర్తి, పలివెల పెద్దిరాజు, తొత్తరమూడి విజయ్, మోకాటి రామూర్తి, సవరపు చంటి బాబు, దర్శిపాటి వెంకటేశ్వరరావు, సత్తాల వెంకట్రావు పాల్గొన్నారు.

కిమ్స్‌లో అత్యాధునిక పరికరాలతో గుండెకు చికిత్స

అమలాపురం టౌన్, మార్చి 25: అంబాజీపేటకు చెందిన 57ఏళ్ల రోగి తీవ్రమైన ఛాతి నొప్పితో అమలాపురం కిమ్స్ గుండె వైద్య విభాగ నిపుణుడు డాక్టర్ అభిషేక్ రవివర్మను సంప్రదించాడు. అత్యవసర పరీక్షల అనంతరం గుండెలో రక్తనాళాలు పూడుకుపోవడంతో రక్తం సరఫరా తగ్గి నొప్పి వస్తున్నట్టు గుర్తించారు. డాక్టర్ రవివర్మ, డాక్టర్ గురుకిరణ్‌వర్మ, డాక్టర్ నాగగణేష్ రోగికి అత్యాధునిక ఓసీటీ పరికరం సహాయంతో రక్త నాళాల్లోకి కెమెరాను పంపి లోపలి దృశ్యాలను తెరపై చూస్తూ స్టంట్ అమర్చి రక్త సరఫరా పని తీరును మెరుగుపరిచారు. వైద్యులను కిమ్స్ చైర్మన్ కేవీవీ సత్యనారాయణరాజు (చైతన్యరాజు), ఎండీ కె.రవికిరణ్ వర్మ, డీన్ డాక్టర్ ఆనంద్‌ఆచార్య సోమవారం అభినందించారు.

గుబ్బల మాస్టారుకు నివాళి

అల్లవరం,మార్చి25: సీనియర్ రాజకీయవేత్త, ఎస్టీయూ రాష్ట్రనేత దివంగత గుబ్బల సత్యనారాయణమూర్తి(మాస్టారు) సేవలను ప్రముఖులు కొనియాడారు. కోడూరుపాడు గుబ్బలవారిపాలెంలో ప్రథమ వర్ధంతి సందర్భంగా లోక్‌సభ ఉమ్మడి అభ్యర్థి గంటి హరీ‌ష్‌మాధుర్, అసెంబ్లీ అభ్యర్థి అయితాబత్తుల ఆనందరావు, మంత్రి పినిపే విశ్వరూప్ తదితరులు విడివిడిగా ఆయనకు నివాళులర్పించారు.మాజీ ఎంపీపీ గుబ్బల మాతకస్తూరి, గుబ్బల జానకీరామ్, గుబ్బల రామప్రసాద్, ఎంపీపీ ఇళ్ళ శేషగిరిరావు, జడ్పీటీసీ కొనుకు గౌతమి, బొర్రా ఈశ్వరరావు, కొనుకు బాపూజీ, జోగి అర్జునరావు, పెచ్చెట్టి చంద్రమౌళి, దెందుకూరి సత్తిబాబురాజు, పెచ్చెట్టి విజయలక్ష్మి, తిక్కా ప్రసాద్, నడింపల్లి సుబ్బరాజు, అధికారి జయలక్ష్మి, వేగిరాజు వెంకట్రాజు, కడలి వెంకటేశ్వరరావు, నార్గన శ్రీనివాస్, పోతుల నాగరాజు పాల్గొన్నారు.

ఎన్నికల కమిషన్ నిబంధనలు పాటించండి

మలికిపురం, మార్చి 25: ప్రతీ ఒక్కరూ ఎన్నికల కమిషన్ నిబంధనలు పాటించాలని మలికిపురం ఎస్ఐ సంపత్‌కుమార్ తెలిపారు. కారు, బైకు, ఆటో, వ్యాన్ తదితర వాహనాలపై ఏదైనా రాజకీయ పార్టీ గుర్తు, జెండా ఉండాలంటే రిటర్నింగ్ ఆఫీసరు నుంచి అనుమతి తప్పనిసరిగా పొందాలన్నారు. అలా కాకపోతే మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ నిబంధనలు అతిక్రమిస్తే కేసు చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

టీడీపీలో కష్టపడి పనిచేసే వారికి గుర్తింపు





ముమ్మిడివరం: యాళ్ళ ఉదయ్‌ను సన్మానిస్తున్న హరీ‌ష్‌మాధుర్, రాయవరం: చెల్లూరులో భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో ఎమ్మెల్యే వేగుళ్ల

ముమ్మిడివరం, మార్చి 25: కష్టపడి నిబద్ధతో పనిచేసే వారికి పార్టీ ఎప్పుడూ గుర్తింపు నిస్తుందని టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీల అమలాపురం పార్లమెంటు ఉమ్మడి అభ్యర్థి గంటి హరీ‌ష్‌మాధుర్ పేర్కొన్నారు. సీహెచ్ గున్నేపల్లి గ్రామ ఉపసర్పంచ్ యాళ్ల సూర్యప్రకాశరావు(ఉదయ్)ను రాష్ట్ర వాణిజ్యం విభాగం కార్యదర్శిగా టీటీపీ అధిష్ఠానం నియమించింది. ఈసందర్భంగా టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు తాడి నరసింహారావు స్వగృహంలో అర్ధాని శ్రీనివాసరావు అధ్యక్షతన యాళ్ల ఉదయ్‌కు సన్మాన సభ నిర్వహించారు. ఉదయ్‌ను హరీ‌ష్‌మాధుర్, పలువురు దుశ్శాలువా, పూలమాలలతో సత్కరించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు గుత్తుల సాయి, గొలకోటి దొరబాబు, చెల్లి అశోక్, పొద్దోకు నారాయణరావు(బాలు), తాడి నరసింహారావు, దొమ్మేటి రమణకుమార్, తాడి జానకీరామ్, చిక్కాల అంజిబాబు, గొల్లపల్లి గోపి, అడబాల సతీష్‌కుమార్, పాసం చిన్నీ, నడింపల్లి శ్రీనివాసరాజు, మాదాల పరంకుశం, రెడ్డి బాలకృష్ణ, దాట్ల బాబు, రెడ్డి సుబ్బారావు, పిల్లి నాగరాజు, గోదశి గణేష్, కుంచనపల్లి నారాయణ, చింతలపూడి కొండబాబు, రంకిరెడ్డి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

వైసీపీని చిత్తుగా ఓడించాలి: వేగుళ్ల

రాయవరం, మార్చి25: ఐదేళ్లుగా అసమర్థ, అవినీతి, దోపిడీ దౌర్జన్యాలతో అల్లాడుతున్న ఆంధ్రప్రదేశ్‌లో వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ఓటు ద్వారా వైసీపీ ప్రభుత్వానికి బుద్ధిచెప్పి ప్రజలు వైసీపీని చిత్తుగా ఓడించాలని ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు పిలుపునిచ్చారు. సోమవారం చెల్లూరులో బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు.టీడీపీ, బీజేపీ, జనసేన కూటమికి ఓటు వేసి ప్రజలు అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. చంద్రబాబు ప్రకటించిన ఆరు గ్యారంటీలను ఎమ్మెల్యే ఇంటింటికీ పర్యటించి ప్రజలకు వివరించారు. టీడీపీ, జనసేన నేతలు చంద్రు వీర్రాజు, మాజీ వైస్ఎంపీపీ దేవు వెంకట్రాజు, మాజీ సర్పంచ్‌లు నూనె ఏసుబాబు, మోరంపూడి రాజ్‌కుమార్, కొప్పిశెట్టి సత్యనారాయణ, ఇళ్ల సత్యనారాయణ, కాదా శ్రీను, కురుపూడి రాజు, దార్ల సుధీర్, అడ్డగాళ్ల నరేష్, కొండేపూడి ఆనంద్, మురకొండ విజయ దుర్గారావు, మార్ని రాంబాబు, దండంగి శ్రీను పాల్గొన్నారు.

ఏపీని డ్రగ్స్‌కు అడ్డాగా మార్చిన వైసీపీ నేతలు

మండపేట, మార్చి 25: డ్రగ్స్ మాఫియాకు వైసీపీ బ్యాచ్ అడ్డాగా మారిందని ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు ధ్వజమెత్తారు. స్థానిక పార్టీ కార్యాలయంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. డ్రగ్స్‌తో పట్టుపడ్డ కూనం వీరభద్రరావుకు వైసీపీ నేతలతో సత్‌సంబంధాలు ఉన్నాయన్నారు. కరోనా సమయంలో వీరభద్రరావు రూ.50లక్షలు విరాళం ఇవ్వటం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. గతంలో విజయవాడలో అశి ట్రేడర్స్ పేరుతో ముద్రాపోర్టులో పట్టుపడ్డ రూ.21 వేలకోట్లు విలువైన హెరాయిన్‌దిగుమతిలో కాకినాడ ఎమ్మెల్యే చంద్రశేఖర్‌రెడ్డి కీలకంగా వ్యవహరించటం నిజం కాదా అని ప్రశ్నించారు. యువతను డ్రగ్స్, గంజాయికి బానిసలుగా మార్చిన ఘనత సీఎం జగన్‌కు దక్కుతుందన్నారు. ఎన్నికల్లో వైసీపీని చిత్తు చిత్తుగా ఓడించి, టీడీపీ, జనసేన, బీజేపీ కూటమికి ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. సమావేశంలో టీడీపీ నేతలు వల్లూరి నారాయణమూర్తి, మందపల్లి చంద్రశేఖర్, చింతపల్లి రామకృష్ణ, సిద్దిరెడ్డి రామన్న పాల్గొన్నారు.

చంద్రబాబు సీఎం అవ్వడం తథ్యం: వేగుళ్ల

కపిలేశ్వరపురం, మార్చి 25: రాష్ట్రంలో ఏర్పడేది టీడీపీ, జనసేన, బీజేపీ ప్రభుత్వమేనని, చంద్రబాబునాయుడు సీఎం అవ్వడం కచ్చితమని ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు అన్నారు. సోమవారం వెదురుమూడిలో బూత్ ఇన్‌చార్జ్‌లు, కుటుంబ సాధికార సారధులు, నాయకులు, కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమిని గెలిపించేందుకు పార్టీ శ్రేణులు అంకిత భావంతో కృషిచేయాలని కోరారు. 48రోజులు కష్టపడి పనిచేస్తేనే పార్టీ గెలుపు సాధ్యమని, పార్టీ సీనియర్ నాయకుల సహకారం తప్పకుండా తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జనసేన నాయకులు గుత్తుల కామరాజు, బోణం ప్రసన్న, నీలకంఠ, టీడీపీ నాయకులు వి.సాయికుమార్‌బాబు, బోణం వెంకట్ శ్రీనివాస్, యరమాటి వరప్రసాద్, ఇళ్ల రాంబాబు, ఉండమట్ల వీరవెంకట్రావు, నూకపెయ్యి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

కూటమి పాలనలోనే సమస్యలకు శాశ్వత పరిష్కారం







ఐ.పోలవరం: బుచ్చిబాబు సమక్షంలో టీడీపీలో చేరికలు, మండపేట: వేగుళ్ల జోగేశ్వరరావు సమక్షంలో టీడీపీలో చేరికలు, అంబాజీపేట: ఉమ్మడి అభ్యర్థి గిడ్డి సత్యనారాయణను సత్కరిస్తున్న పార్టీ నాయకులు

కూటమి అభ్యర్థి దాట్ల బుచ్చిబాబు

ఐ.పోలవరం, మార్చి 25: కూటమి ప్రభుత్వ పాలనలో మాత్రమే లంక గ్రామాల సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ముమ్మిడివరం అసెంబ్లీ కూటమి అభ్యర్థి దాట్ల బుచ్చిబాబు అన్నారు. జి.మూలపొలం, జి.వేమవరం, గుత్తెనదీవి గ్రామాల్లో సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. అమలాపురం పార్లమెంటు అభ్యర్థి గంటి హరీ‌ష్‌మాధుర్, మాజీ ఎమ్మెల్యే చెల్లి వివేకానంద, గుత్తుల సాయి, రాయపురెడ్డి నీలకంఠేశ్వరరావు, బీర సత్యకుమారి, సాకా సీతాదేవి, దాసరి జగదీశ్వరి, ముదునూరి రామలింగరాజు, లంకలపల్లి బుల్లియ్య, సాగిరాజు సూరిబాబు రాజు, ముంగి కృష్ణ, సంగాని వీరబాబు, లంకే శ్రీను, చోడిశెట్టి బులితమ్ముడు, పెంట రవి, చిక్కాల శ్రీనివాసరావు, బొంతు శ్రీరాములు, దండుప్రోలు సాహెబ్ పాల్గొన్నారు.

టీడీపీలో పలువురు చేరిక

మండపేట, మార్చి25: 20వవార్డుకు చెందిన గండి నాగేశ్వరరావు వైసీపీని వీడి అనుచరులతో కలిసి ఎమ్మెల్యే సమక్షంలో టీడీపీ చేరారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో వారికి ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు, మున్సిపల్ మాజీ చైర్మన్ చుండ్రు శ్రీవరప్రకాష్ కండువాలుకప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

నలభై కుటుంబాలు టీడీపీలో చేరిక

ఐ.పోలవరం, మార్చి 25: సోమవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా జి.మూలపొలం, ఎర్రగరువు, జైభీమ్‌నగర్‌లలో 40 కుటుంబాలు వైసీపీ నుంచి దుండుప్రోలు సాహెబ్ ఆధ్వర్యంలో టీడీపీలో చేరాయి. కూటమి ముమ్మిడివరం అసెంబ్లీ అభ్యర్థి దాట్ల బుచ్చిబాబు, అమలాపురం పార్లమెంటు అభ్యర్థి గంటి హరీ‌ష్‌మాధుర్ సమక్షంలో చేరికలు జరిగాయి. పార్టీలో చేరిన వారిలో పోతాబత్తుల చినవెంకట్రావు, ఓలేటి కాసురాజు, గోడా బుల్లియ్య, పరమట వెంకటేశ్వరరావు, చింతపల్లి ఏడుకొండలు, చింతపల్లి కృష్ణ, చింతపల్లి రాకేశ్ ఉన్నారు.

కలిసికట్టుగా పనిచేసి విజయం సాధించాలి

అంబాజీపేట, మార్చి 25:ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీల శ్రేణులు కలిసికట్టుగా పనిచేసి పార్టీ అభ్యర్థుల విజయానికి కృషిచేయాలని అమలాపురంలోక్‌సభ ఉమ్మడి అభ్యర్థి గంటి హరీ‌ష్‌మాధుర్ కోరారు. మాచవరం యువగణపతి ఆలయం, అంబాజీపేట వేంకటేశ్వరస్వామి ఆలయంలో హరీ‌ష్‌మాధుర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. టీడీపీ శ్రేణులు ఆయనకు స్వాగతం పలికారు. నాయకులు దాసరి వీరవెంకట సత్యనారాయణ, గణపతి వీరరాఘవులు, బొంతు పెదబాబు, గుడాల ఫణి, నాగాబత్తుల వెంకటసుబ్బారావు, రవణం రాము, అక్కల సత్తిబాబు, యాగన వంశీ, మట్టా నాగేంద్ర, నిచ్చన్నకోళ్ళ అరుణ్, దాసరి చిన్న, దాసరి వాసు పాల్గొన్నారు.

ఉమ్మడి పార్టీ శ్రేణుల కలయిక

అంబాజీపేట, మార్చి 25: పి.గన్నవరం అసెంబ్లీ ఉమ్మడి అభ్యర్థి గిడ్డి సత్యనారాయణ పుల్లేటికుర్రు, అంబాజీపేట తదితర గ్రామాల్లో పార్టీ శ్రేణులను కలిశారు. పుల్లేటికుర్రులో మాజీ ఎంపీపీ దాసరి వీరవెంకట సత్యనారాయణ ఇంటి వద్ద టీడీపీ, జనసేన పార్టీ శ్రేణులను కలిశారు. బస్టాండ్ సమీపంలోని ఓ ప్రైవేట్ లేఅవుట్‌లో కొర్లపాటి గోపి ఆధ్వర్యంలో పలువురు జనసేన నేతలు సత్యనారాయణకు ఘనస్వాగతం పలికారు. ఆయనకు గోపి, పలువురు నాయకులు పుష్పగుచ్ఛాలు అందించి అభినందనలు తెలిపారు. అనంతరం స్థానిక వెంకట్రాజు ఆయిల్ మిల్లు వద్ద సత్యనారాయణకు క్లస్టర్ ఇన్‌చార్జ్ గణపతి వీరరాఘవులు ఆధ్వర్యంలో పలువురు పార్టీ నాయకులు ఘనస్వాగతం పలికారు. అనంతరం సత్యనారాయణ పార్టీ నేతలను పరిచయం చేసుకున్నారు. జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు శిరిగినీడి వెంకటేశ్వరరావు, బొంతు పెదబాబు, నాగాబత్తుల వెంకటసుబ్బారావు, అరిగెల బలరామమూర్తి, అరిగెల సూరిబాబు, షైపాల తాతాజీ, కొర్లపాటి వెంకటేశ్వరరావు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

విజయానికి సహకరించాలి: గిడ్డి

మామిడికుదురు, మార్చి25: ఉమ్మడిఅభ్యర్థి గిడ్డి సత్యనారాయణ మండలంలో మూడు పార్టీల ప్రముఖులను మర్యాద పూర్వకంగా కలుసుకుంటున్నారు. సోమవారం మగటపల్లిలో టీడీపీ నేత నామన రాంబాబును కలుసుకుని తన విజయానికి కృషి చేయాలని కోరారు. జనసేన, టీడీపీ, బీజేపీ పార్టీల నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పనిచేసి విజయాన్ని సాధిందామన్నారు. పార్టీ మండల అధ్యక్షుడు మొల్లేటి శ్రీనివాస్, జాలెం శ్రీనివాసరాజా, నాయకులు బోనం బాబు, సూదా బాబ్జి, మద్దాల కృష్ణమూర్తి, శిరిగినీడి వెంకటేశ్వరరావు, వాసంశెట్టి కుమార్, సంసాని పెద్దిరాజు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్ర అభివృద్ధి

రామచంద్రపురం, మార్చి25: టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని టీడీపీ రామచంద్రపురం నియోజకవర్గ అభ్యర్థి వాసంశెట్టి సుభాష్ అన్నారు. సోమవారం రామచంద్రపురంలో వైఎస్ఆర్ నగర్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో టీడీపీకి ఓటు వేయాలని అభ్యర్థించారు.మాజీ ఏఎంసీ చైర్మన్ గరిగిపాటి సూర్యనారాయణ మూర్తి, టీడీపీ పట్టణ అధ్యక్షుడు కడియాల రాఘవన్, జనసేన, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

‘వైసీపీ సొంత సొమ్ములు పేదలకు ఇవ్వలేదు’

ఆలమూరు, మార్చి 25: కాలనీలకు, ప్రభుత్వ సంక్షేమ పథకాలకు వైసీపీ సొంత సొమ్ములు పేదలకు పంపిణీ చేయలేదని, పన్నుల రూపంలో మనం కట్టిన సొమ్మునే మనకు ఇస్తున్నారని టీడీపీ, బీజేపీ,జనసేన కూటమి నాయకులు అన్నారు. చింతలూరులో కొందరు నాయకులు తామే సొంతంగా సొమ్ములు ఇచ్చి ఇళ్లు కట్టించినట్టు ప్రచారం చేయడాన్ని సోమవారం వారు ఖండించారు. చింతలూరులో 2016-17లో ఎన్డీయే హయాంలో స్థల సేకరణ జరిగిందని, ఇంటి నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని, రాష్ట్రప్రభుత్వ నిధులు ఏమీలేవని వారు చెప్పారు. కాలనీలోని స్థలంలో కొందరు ఇసుక నిల్వ చేసుకుని లబ్ధి పొందుతున్నారని... అధికారులు స్పందించి వివరణ ఇవ్వాలని లేనిపక్షంలో ఇసుకను సీజ్ చేయాలన్నారు. టీడీపీ నాయకులు దండంగి మమత, వైట్ల శేషుబాబు, చింతలూరి ఫణికుమార్, వాకా సుబ్బలక్ష్మీదేవి, బీజేపీ నాయకులు నాగిరెడ్డి స్వామి, అయినవిల్లి సత్తిబాబు, బలుసు శ్రీను, తోరాటి ఆంజనేయులు, జనసేన నాయకులు దేశాబత్తుల సత్యనారాయణ, మట్టా కాశీ, దాసరి నవీన్ పాల్గొన్నారు.

అంబేడ్కర్ ఆశయ సాధనకు కృషిచేయాలి

కపిలేశ్వరపురం, మార్చి 25: డా. బీఆర్‌అంబేడ్కర్ ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరూ కృషిచేయాలని పలువురు వక్తలు పేర్కొన్నారు. సోమవారం టేకిలో ఏఐఎం ఆధ్వర్యంలో ఐలవ్ అంబేడ్కర్ పేరుతో 133వ జయంతి కార్యక్రమాలను ప్రారంభించారు. విద్యార్థులకు ప్రతిభా పోటీలు నిర్వహించి విజేతలకు ప్రముఖులు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో రాజమహేంద్రవరం గైట్‌ఫార్మసీ స్కూల్ ఆఫీసర్ షేక్ మీరా, మోడ్రన్ స్కూల్, గైట్‌ఫార్మసీ స్కూల్‌అధ్యాపకులు ఎస్.సూర్యప్రతాప్, ఎం.చిన్నబాబు, సాదే కిషోర్ కుమార్, దండంగి చిన్నబాబు, ఎస్.పవన్‌కుమార్, పాలింగి శ్రీను, పెట్టా సతీష్, అంబేడ్కర్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

ఆశా వర్కర్ల యూనియన్ జిల్లా కార్యవర్గం ఎన్నిక

రామచంద్రపురం(ద్రాక్షారామ), మార్చి25: ఆశావర్కర్ల జిల్లా యూనియన్ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.రామచంద్రపురంలో చెలికానిరామారావు స్మారక భవనంలో సోమవారం ఆశవర్కర్ల జిల్లా సమావేశం జరిగింది. గౌరవ అధ్యక్షురాలుగా కె.కృష్ణవేణి, అధ్యక్షురాలుగా బి.ఎస్తేరు రాణి, ప్రధాన కార్యదర్శిగా ఎం.సుభాషిణి, కోశాధికారిగా సీత, 15మంది సభ్యులతో 35 మంది కమిటీని ఎన్నుకున్నారు. సంఘం కార్యదర్శి కె.ధనలక్ష్మి, సీఐటీయూ నాయకుడు నూకల బలరాం మాట్లాడుతూ ఆశాల వేతనాలు పెంచుతూ పార్టీలు మేనిఫెస్టోలో పొందుపర్చాలన్నారు. కాకినాడజిల్లా ప్రధాన కార్యదర్శి పద్మ, ఈశ్వరి, రాజమండ్రి జిల్లా అధ్యక్షులు అన్నా మణి పాల్గొన్నారు.

సినిమా గైడ్

అమలాపురం

వెంకటరామ	: అనన్య
వెంకటరమణ	: లైన్‌మెన్
శ్రీలలిత	: గామి
శేఖర్ స్ర్కీన్-1	: రజాకార్
శేఖర్ స్ర్కీన్-2	: హనుమాన్
రమా	: ప్రేమలు
గణపతి	: గుంటూరు కారం
వెంకటపద్మావతిస్ర్కీన్-1	: ఓం బీం బుష్
వెంకటపద్మావతి స్ర్కీన్-2	: భీమా

కుమార్‌ను కలిసిన ఆనందరావు

అమలాపురంటౌన్, మార్చి25: టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి అభ్యర్థి అయితాబత్తుల ఆనందరావు సోమవారం బీజేపీ కిసాన్‌మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యుడు నల్లా పవన్ కుమార్‌ను ఆయన నివాసంలో కలుసుకున్నారు. విద్యార్థి దశ నుంచి ఆనందరావుతో ఉన్న సాన్నిహిత్యాన్ని వివరించడంతో ఆయన అధ్యాపకునిగా పనిచేసిన సమయంలో తాను విద్యార్థినని పవన్ గుర్తుచేశారు. టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లాడ స్వామినాయుడు, వాణిజ్య విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి కర్రి దత్తుడు, కౌన్సిలర్ బొర్రా వెంకటేశ్వరరావు, మాజీ ఎంపీపీ బొర్రా ఈశ్వరరావు, రంకిరెడ్డి రామలింగేశ్వరరావు పాల్గొన్నారు.

ఎన్‌డీఏ అభ్యర్థి నమశ్శివాయ నామినేషన్ దాఖలు

యానాం, మార్చి25: పుదుచ్చేరి లోక్‌సభ స్థానానికి ఎన్‌డీఏ అభ్యర్థిగా పుదుచ్చేరి హోంమంత్రి నమశ్శివాయ నామినేషన్ దాఖలుచేశారు. తొలుత సీఎం రంగసామితో స్థానిక ఆలయంలో ప్రత్యేక పూజలు అనంతరం ర్యాలీగా కలెక్టరేట్‌కు చేరారు. సీఎం రంగసామి సమక్షంలో బీజేపీ అభ్యర్థిగా నమశ్శివాయ నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి కులుతుంగన్‌కు అందజేశారు.

కూటమి అభ్యర్థి విజయానికి కృషిచేస్తా

మామిడికుదురు, మార్చి 25: పి.గన్నవరం నియోజకవర్గ అభ్యర్థి విజయానికి కృషి చేస్తానని నియోజకవర్గ టీడీపీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు జాలెం సుబ్బారావు పేర్కొన్నారు. సోమవారం నగరంలో జరిగిన టీడీపీ గ్రామశాఖ సమావేశంలో సుబ్బారావు మాట్లాడారు. అధిష్ఠానం నిర్ణయం ప్రకారం కూటమి అభ్యర్థి విజయానికి నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలన్నారు. సర్పంచ్ జాలెం రమణకుమారి, కోళ్ల సురేష్‌బాబు, మొల్లేటి శ్రీనివాస్, జాలెం ఉమాపార్వతి, రాయుడు ఆనందరావు, మొల్లేటి పార్వతి, జాలెం రాజేష్ పాల్గొన్నారు.

వైభవంగా శ్రీకాట్రుమాయమ్మ జాతర మహోత్సవాలు

రాజోలు, మార్చి25: కాట్రేనిపాడులో వేంచేసి ఉన్న ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీకాట్రుమాయమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలు సోమవారం వైభవంగా జరిగాయిఅధిక సంఖ్యలో భక్తులు అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. జాతర మహోత్సవంలో డి.డ్యాన్స్‌షో పండు మాష్టారు పాల్గొని భక్తుల్లో ఉత్తేజం నింపారు. అమ్మవారి ఆలయాన్ని విద్యుత్ కాంతులతో అలంకరించారు. జాతర మహోత్సవానికి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

అన్నదాన ట్రస్టుకు రూ.లక్ష విరాళం

ఆత్రేయపురం, మార్చి25: వాడపల్లి పుణ్యక్షేత్రం శ్రీవేంకటేశ్వరస్వామి దేవస్థానంలో నిర్మిస్తున్న వకుళమాత అన్నప్రసాద నూతన భవన నిర్మాణానికి ఆత్రేయపురానికి చెందిన సాగిరాజు సూర్యతేజ రూ.1,01,116 విరాళం ఇచ్చారు.

యువకుడి ఆత్మహత్య

ఆలమూరు, మార్చి 25: సంధిపూడిలో సోమవారం ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... కపిలేశ్వరపురానికి చెందిన అరలవల్లి అయోధ్యరాముడు (23) సంధిపూడిలో అమ్మమ్మ ఇంటి వద్ద ఉంటున్నాడు. అవివాహితుడైన అతడు సోమవారం ఇంట్లోని ఫ్యాన్‌కి ఉరి వేసుకున్నాడు. గుర్తించిన కుటుంబీకులు రాముడిని ఆలమూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అప్పటికే మృతి చెందినట్టు వైద్యులు ధ్రువీకరించారు. ఆలమూరు ఎస్ఐ శ్రీను నాయక్ కేసు దర్యాప్తు చేస్తున్నారు. ఆత్మహత్యకు గల కారణాలు ఇంకా తెలియలేదని ఎస్ఐ చెప్పారు.

వైసీపీ లీగల్ సెల్ పట్టణ అధ్యక్షునిగా అఖిలేశ్వరరెడ్డి

ముమ్మిడివరం, మార్చి 25: ముమ్మిడివరం నగర పంచాయతీకి చెందిన కోనా వెంకటఅఖిలేశ్వరరెడ్డిని వైసీపీ ముమ్మిడివరం పట్టణ లీగల్ సెల్ అధ్యక్షునిగా పార్టీ అధిష్ఠానం నియమించింది. అఖిలేశ్వరరెడ్డిని పలువురు పూలమాలలు, దుశ్శాలువాలతో అభినందనలు తెలిపారు.

ఘనంగా చండీహోమం

ఐ.పోలవరం, మార్చి25: మురమళ్ళ వీరేశ్వరస్వామి ఆలయంలో సోమవారం చండీహోమం ఘనంగా నిర్వహించారు. అర్చకుడు పేటేటి శ్యామలకుమార్ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు జరిగాయి. తొలుత గణపతిపూజ, మండపారాధన అనంతరం చండీహోమం, పూర్ణాహుతి జరిగాయి. 111మంది భక్తులు హోమంలో పాల్గొన్నారు. ఈవో మాచిరాజు లక్ష్మీనారాయణ ఏర్పాట్లను పర్యవేక్షించారు. కార్యక్రమంలో వేదుల హనుమాన్, ఆకొండి కిరణ్, భక్తులు పాల్గొన్నారు.

బోస్, తోట ఆత్మీయ కలయిక సమావేశం



ద్రాక్షారామ, మార్చి 25: రామచంద్రపురం, మండపేట నియోజవర్గాల్లో వైసీపీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని ఎంపీ బోస్, ఎమ్మెల్సీతోట త్రిమూర్తులు పిలుపునిచ్చారు. వెంకటాయపాలెంలోని సాయిమాధవానంద ఫంక్షన్ హాలులో సోమవారం ఎంపీ బోస్, ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు వర్గాల ఆత్మీయ కలయిక సమావేశం జరిగింది. ఎంపీ చింతా అనురాధ, ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు, ఎంపీ అభ్యర్థి రాపాక వరప్రసాద్, వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పిల్లి సూర్యప్రకాష్, తోట పృథ్వీరాజ్, ఎంపీపీలు, జడ్పీటీసీలు, సర్పంచ్‌లు, కౌన్సిలర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు. తొలుత హసన్‌బాద నుంచి వెంకటాయపాలెం వరకు మోటారుసైకిల్ ర్యాలీ నిర్వహించారు.

రేపటి నుంచి ఎన్నికల ప్రచారం

అమలాపురం రూరల్, మార్చి 25: టీడీపీ-జనసేన-బీజేపీ కూటమిగా వస్తున్నా ఓటర్లు మాత్రం వైసీపీ వెంటే ఉన్నారని మంత్రి పినిపే విశ్వరూప్ పేర్కొన్నారు. ఇందుపల్లిలోని ఎ1 కన్వెన్షన్ హాలులో వైసీపీ మండల శాఖ కార్యకర్తల సమావేశాన్ని బొంతు గోవిందుశెట్టి అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. బుధవారం ఉప్పలగుప్తం మండలం ఎస్.కొత్తపల్లి నుంచి ఎన్నికల ప్రచారం ప్రారంభిస్తామని, 29న అమలాపురం రూరల్ భట్నవిల్లిలో ప్రచారం చేస్తానని విశ్వరూప్ ప్రకటించారు. సమావేశంలో ఎమ్మెల్సీ కుడుపూడి సూర్యనారాయణ, మాజీ జడ్పీటీసీ కుడుపూడి బాబు, బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ పీకే రావు, డైరెక్టర్ మంగళంపల్లి అంజిబాబు, ఎంపీపీ కుడుపూడి భాగ్యలక్ష్మి, ఏఎంసీ చైర్‌పర్సన్ దంగేటి జోలామణి, జడ్పీటీసీ పందిరి శ్రీహరి, వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామిశెట్టి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఉప్పలగుప్తం: వైసీపీ మండల అధ్యక్షుడు బద్రి బాబ్జీ అధ్యక్షతన సోమవారం గొల్లవిల్లిలో పార్టీ కార్యకర్తల సమవేశం జరిగింది. మంత్రి విశ్వరూప్ మాట్లాడుతూ తన విజయానికి తోడ్పాటునందించాలని కోరారు. వైసీపీ ప్రధాన కార్యదర్శి పినిపే జయరాజ్, ఎమ్మెల్సీ కుడుపూడి సూర్యనారాయణరావు, జడ్పీటీసీ గెడ్డం సంపదరావు,దంగేటి రాంబాబు, వైస్ఎంపీపీ సాదేశ్రీనివాసరావు, జోగి రామ్మోహన్‌రాజారావు, వంగా గిరిజానాగకుమారి,చెల్లుబోయిన శ్రీనివాస్, చప్పిడి దుర్గారావు, సలాది సతీష్, మానే శ్రీనివాసరావు పాల్గొన్నారు.

భగత్‌సింగ్ స్ఫూర్తితో పోరాడాలి

ద్రాక్షారామ,మార్చి25: భగత్‌సింగ్, రాజగురు, సుఖ్‌దేవ్‌ల స్ఫూర్తితో విద్యార్థులు పోరాడాలని పీడీఎస్‌యూ నాయకులు బి.సిద్దూ అన్నారు.సోమవారం హసన్‌బాద సమీకృత వసతి గృహంలో భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్‌ల వర్ధంతి నిర్వహించారు. పీడీఎస్‌యూ నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పెసల సేవలు అభినందనీయం

యానాం, మార్చి 25: యానాం పరిపాలనాధికారి కార్యాలయం సూపరింటెండెంట్ పెసల ఓంనమశ్శివాయ (శివ) సేవలు అభినందనీయమని పరిపాలనాధికారి మునిస్వామి అన్నారు. ఈనెలలో ఉద్యోగ విరమణ చేయనున్న నేపథ్యంలో పరిపాలనాధికారి కార్యాలయం సమావేశం హాలులో సోమవారం శివ, సతీమణి పద్మావతి దంపతులను ఆర్ఏ, కార్యాలయ సిబ్బంది, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది ఘనంగా సత్కరించారు.

యానాంలో పుదుచ్చేరి చీఫ్ జడ్జి పర్యటన

యానాం, మార్చి 25: యానాంలో పుదుచ్చేరి చీఫ్‌జడ్జి చంద్రశేఖరన్ పర్యటించారు. రెండు రోజుల పర్యటకు వచ్చిన ఆయనకు ప్రభుత్వ అతిథి గృహం వద్ద పరిపాలనాధికారి మునిస్వామి, ఎస్పీ రాజశేఖరన్, సీఐ షణ్ముగం, ఎస్ఐ మురుగానందం, న్యాయవాది మాజేటి నటరాజన్ స్వాగతం పలికారు.

సత్యనారాయణస్వామికి శ్రీచక్ర స్నానం

మామిడికుదురు, మార్చి 25: మాకనపాలెంలో వేంచేసి ఉన్న శ్రీఅతనంతలక్ష్మీభూదేవి సమేత సత్యనారాయణస్వామి కల్యాణోత్సవాల్లో భాగంగా సోమవారం స్వామివారికి చక్రస్నానం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ప్రతాలు, మొక్కులు, అభిషేకాలు, హోమం తదితర పూజలు ఘనంగా నిర్వహించారు. అనంతరం స్వామివార్ని పొన్న వాహనంపై ఊరేగించారు. ఈసందర్భంగా జరిగిన అన్నసమారాధనలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. రాత్రి కడలి సత్యనారాయణ ప్రదర్శించిన బాలనాగమ్మ నాటకం ఆకట్టుకుంది.

నేత్రపర్వంగా వెంకటేశ్వరస్వామికి చక్రస్నానం

రావులపాలెం, మార్చి 25: రావులపాలెంలోని శ్రీఅలివేలు మంగ పద్మావతి అండాళ్ల సమేత శ్రీవెంకటేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం స్వామివారికి చక్రస్నాన మహోత్సవం నేత్రపర్వంగా సాగింది. స్వామివారికి అర్చనలు, అభిషేకాలు, అష్టోత్తర సహస్రనామ పూజలు, నీరాజన మంత్రపుష్పం ఘనంగా జరిగాయి. మహాశాంతి హోమం, పూర్ణహూతి, తిరుచ్చి వాహనోత్సవం వైభవంగా జరిగాయి. భక్తులు, గోవింద మాలధారులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకుని తీర్థ, ప్రసాదాలు స్వీకరించారు.

వైభవంగా అమ్మవారి తెప్పోత్సవం

అంతర్వేది, మార్చి 25: మోరిమహాలక్ష్మమ్మ, కనకమహాలక్ష్మమ్మ తీర్థ మహోత్సవాల్లో భాగంగా ఆదివారం రాత్రి మోరి మహాలక్ష్మమ్మ, కనకమహాలక్ష్మమ్మల తెప్పోత్సవం వైభవంగా జరిగింది. ప్రత్యేకంగా నీటి కొలను ఏర్పాటుచేసి అమ్మవార్లకు తెప్పోత్సవం నిర్వహించారు. ఆది పరాశక్తి నిత్య నికేతన్ దూరదర్శన్ డైరెక్టర్ నాట్యాచారిణి కుమారి వలవల అనంతలక్ష్మీదేవి శిష్య బృందం అష్టలక్ష్మీ వైభవం, శివపార్వతుల తాండవం, శ్రీదేవి భూదేవి సమేత మలయప్పస్వామి వైభవం, గోపికాకృష్ణ బృందావన నృత్యాలు, జాతీయ కళాకారులతో కూచిపూడి నృత్యప్రదర్శన జరిగింది. కళాకారులను ఉత్సవకమిటీ అభినందించింది.

పీఠంలో ఫాల్గుణ పౌర్ణమి పూజలు

రాయవరం,మార్చి 25: వెదురుపాక విజయదుర్గా పీఠంలో ఫాల్గుణ పౌర్ణమి పూజలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి ప్రత్యేక అలంకరణ జరిపి మహిళలు సామూహిక కంకుమార్చనలు చేశారు. భక్తులు పీఠాధిపతి గాడ్ ఆశీస్సులు పొందారు. కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటర్ వీవీ బాపిరాజు, విజయదుర్గా సేవాసమితి ప్రతినిధులు గాదే సత్యవెంకట కామేశ్వరి భాస్కరనారాయణ, పెద్దపాటి సత్యకనకదుర్గ, బి.రమ, పీఆర్వో బాబి, భక్తులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీవేణుగోపాలస్వామి వారి శ్రీపుష్పోత్సవం

కపిలేశ్వరపురం, మార్చి 25: అంగరలో వేంచేసియున్న శ్రీరుక్మిణీ సత్యభామ సమేత శ్రీవేణుగోపాలస్వామి వారి శ్రీపుష్పోత్సవం సోమవారం ఘనంగా జరిగింది. ఆలయ అర్చకులు పెద్దింటి వెంకటలక్ష్మీనరసింహాచార్యులు, ప్రసన్నకుమార్ భార్గవ్ ఆచార్యులు ఆధ్వర్యంలో పెద్దింటి మురళీకృష్ణమాచార్యులు స్వామివారికి విశేష పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారికి పవళింపుసేవ (శ్రీపుష్పయాగం) వేదమంత్రోచ్చారణల నడుమ శాస్త్రోక్తంగా జరిపారు. కార్యక్రమంలో అంగర, పడమరఖండ్రిక గ్రామస్తులు, అధిక సంఖ్యలో మహిళలు, భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలి

ముమ్మిడివరం, మార్చి 25: ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని ముమ్మిడివరం నోడల్ అధికారి, స్వీప్ డిప్యూటీ కలెక్టర్ ఎ.మధుసూదనరావు పేర్కొన్నారు. స్థానిక నగర పంచాయతీ కార్యాలయం నుంచి గాంధీబొమ్మ సెంటర్ వరకు ర్యాలీగా వెళ్లి అక్కడ మానవహారం నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. స్వేచ్ఛగా, స్వచ్ఛందంగా ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో నగర పంచాయతీ కమిషనర్ జి.వెంకట్రామిరెడ్డి, సచివాలయ, నగర పంచాయతీ, మెప్మా, డ్వాక్రా గ్రూపు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.